

# ప్రజాస్ఫూర్తి

PRAJASPOORTHI TELUGU DAILY

తెలుగు దినపత్రిక

PS NEWS

మేడ్చల్ - మల్కాజిగిరి | ఎడిటర్ - గడ్డమీది బాలరాజు | సోమవారం 21-10-2024 | సంపుటి - 21 | సంచిక -186 | రూ : 4 | పేజీలు: 8




2లో

## కేసీఆర్‌కే జనం జై..

- రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే కారుదే జోరు
- స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ బీఆర్ఎస్‌కే ప్రయోజనం
- ఆరు గ్యారెంటీలు, రుణమాఫీపై గుర్రుగా మహిళలు, రైతులు
- కాంగ్రెస్ అంతర్గత సర్వేలో వెల్లడి
- ఫిరాయింపు నేతల సెగ్మెంట్లలో రహస్యంగా సమాచార సేకరణ

### పత్తా లేని మంత్రుల కమిటీ నివేదిక..

## యాసంగి సీజన్‌లోనూ రైతుభరోసాకు ఏగనామం!

- యాసంగికీ భరోసాలేదు !
- మంత్రుల కమిటీ నివేదిక ఇచ్చేదెప్పుడు?
- అభిప్రాయ సేకరణే పూర్తి చేయని కమిటీ
- 4 నెలలు గడుస్తున్నా పత్తాలేని నివేదిక
- ఇప్పటికే వానకాలం రైతుబంధుకు రాంరాం

హైదరాబాద్, అక్టోబర్ 20 : 15 రోజుల్లో ఇవ్వాల్సిన నివేదిక నాలుగు నెలలైనా పత్తా లేదు. ఎప్పు డు ఇస్తుందో కూడా తెలియదు. అతీ గతీ లేని నివేదికతో రైతుభరోసా పంపిణీకి లింకు పెట్టారు. రైతుభరోసాపై మంత్రుల కమిటీ నివేదిక వచ్చాకే యాసంగి పెట్టుబడిసాయం అందిస్తామని మంత్రి తుమ్మ ల నాగేశ్వరరావు కుండబద్దలు కొట్టారు. దీంతో ఆ నివేదిక ఇచ్చేదెప్పుడు.. రైతుభరోసా వచ్చేదెప్పుడు అనే ప్రశ్నలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి. బోడిగుండుకు మోకాలికి లింకు పెట్టినట్టుగా

తరువాయి 2లో



## అదానీతో కాంగ్రెస్ అధిష్ఠానం కుస్తీ..

## సీఎం రేవంత్ దోస్తీ

- రాష్ట్రంలో భారీగా అదానీ పెట్టుబడులు
- సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు
- దావోస్‌లోనే ప్రభుత్వంతో అదానీ ఒప్పందం
- స్కిల్ యూనివర్సిటీకి రూ.100 కోట్ల విరాళ

హైదరాబాద్, అక్టోబర్ 20: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ నిత్యం అదానీకి వ్యతిరేకంగా పోరాడుతుంటే రాష్ట్రంలోని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం

తరువాయి 2లో





## ఈవీ రంగంలో అద్భుతం..

- ప్రయాణించే కొద్దీ పెరిగే బ్యాటరీ ఎనర్జీ!
- అన్‌లిమిటెడ్ రేంజ్ ఈవీ!
- 'ఈ-క్యాట్' టెక్నాలజీతో అద్భుతం

లాటినా (ఇటలీ), అక్టోబర్ 20: ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) రంగంలో అద్భుతం ఆవిష్కృతమైంది. మాడిఫై చేసిన ఓ ఎలక్ట్రిక్ కారుతో 'అన్‌లిమిటెడ్ రేంజ్' సాధ్యమైంది. ఇటలీలోని లాటినాలో గత నెల ఆ కారు పనితీరును ప్రదర్శించారు. 6 గంటలపాటు ప్రయాణించిన తర్వాత ఆ కారు బ్యాటరీలో శక్తి సాంద్రత తగ్గకపోగా మరింత పెరిగినట్టు ఎలక్ట్రానిక్ ఇంజినీరింగ్ నిపుణులు తేల్చారు. ఈ ప్రదర్శనలో ప్రముఖ

తరువాయి 2లో

### నల్లమలలో

## మళ్లీ యురేనియం అలజడి!

- కర్నూల్ జిల్లా కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో 68 బోర్ల తవ్వకాలకు కేంద్రం అనుమతి
- అడ్డుకునేందుకు సిద్ధమవుతున్న స్థానికులు
- అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ గ్రామాల్లోనూ భయాందోళనలు



హైదరాబాద్, అక్టోబర్ 20 : ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూల్ జిల్లా కప్పట్రాళ్ల అటవీ ప్రాంతంలో యురేనియం నిల్వలను వెలికితీసేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్న ప్రచారంతో నల్లమల అటవీ ప్రాంతంలోని పల్లెల్లో అలజడి మొదలైంది. తాజాగా యురేనియం నిల్వలను గుర్తించేందుకు అటమిక్ మినరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎకో ఆపరేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ 68 బోర్ల తవ్వకాలకు అనుమతి ఇచ్చిందన్న ప్రచారంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ఆదోని రేంజ్ పత్తికొండ సెక్షన్ కప్పట్రాళ్ల ఫారెస్ట్ పరిధిలో 468.25 హెక్టార్ల అటవీశాఖకు చెందిన భూములు ఉన్నాయి. కౌలుట్లయ్యమలగా పిలిచే ఈ రిజర్వ్ ఫారెస్ట్ కప్పట్రాళ్ల, పీ కోటకొండ, మాదాపురం, చెల్లెలచెలిమిల, గుండ్లకొండ గ్రామాల మధ్య విస్తరించి ఉన్నది. ఆ కొండపైనే కౌలుట్లయ్యస్వామి ఆలయం ఉన్నది. ఈ ప్రదేశంలోనే సర్వే కోసం అనుమతులు వచ్చాయని, 6.8 హెక్టార్ల అటవీ భూమిలో బోర్‌వెల్స్ తవ్వకాలకు కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సలహామండలి ఆమోదం లభించినట్టు ప్రచారం జరుగుతున్నది.

దీంతో ఆ ప్రాంత ప్రజలు యురేనియం తవ్వకాలను అడ్డుకోవడానికి సిద్ధమవుతున్నారు. వాస్తవంగా నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం నిక్షేపాలు ఉన్నాయని, దీనికి సంబంధించి సర్వే చేసేందుకు 2016 ప్రాంతంలో ప్రయత్నాలు జరిగాయి. కానీ అప్పట్లో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత

తరువాయి 2లో

## 40 వేలకే నాలుగు ఎకరాలు..

- గిరిజనేతరులకు పోడు పట్టాలు
- 40 వేలకు నాలుగు ఎకరాలు
- పాత తేదీలతో పాస్ పుస్తకాల జారీ
- పట్టా పుస్తకాలతో బ్యాంకుల్లో రుణాలు
- వరంగల్, హైదరాబాద్ కేంద్రంగా ముఠా
- ములుగు జిల్లాలో జోరుగా భూదందా



ములుగు, అక్టోబర్ 20 : భూముల ధరలన్నీ ఆకాశాన్ని అంటుతున్న వేళ.. 40 వేలకే నాలుగు ఎకరాల భూమి అంటే ఆశ్చర్యపోతున్నారా? అటవీ భూముల పోడు పట్టాలను ఆసరాగా చేసుకుని ములుగు జిల్లా కేంద్రంలో జరుగుతున్న భూదందా ఇది. ఏజెన్సీ గ్రామాల్లో 1/70 చట్టం అమలులో ఉండగానే పోడు పట్టాల పంపిణీ గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్నది. అదీ గిరిజనులకు కాదు.. గిరిజనేతరులకు పోడు పట్టాలు అందుతున్న తీరు ములుగు జిల్లాలో వెలుగు చూసింది.

గిరిజనేతరులకు పోడుపట్టాలు

ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామాలకు చెందిన కొందరు రైతులు తమ పేరుపై నాలుగు ఎకరాల చొప్పున పోడు భూముల పట్టాలు పొందినట్టు తెలిసింది. పట్టాలు పొందిన రైతులు జంగాలపల్లి యూనియన్ బ్యాంకులో సంప్రదించి తమకు రుణాలను మంజూరు చేయాలని కోరారు. నిబంధనల ప్రకారం గిరిజనులకే పోడు పట్టాలు రావాలి. కానీ గిరిజనేతరులకు పోడు పట్టాలు రావడం ఏమిటని సందేహం వచ్చిన బ్యాంకు మేనేజర్ పట్టాలను తీసుకెళ్లిన వారిని మందలించినట్టు తెలిసింది.

తరువాయి 2లో

### మూసీ మోసం..

## హైదరాబాద్‌లో సుందరీకరణ

- ఆది, అంతం.. మూసీ మోసం!
- దామగుండంలో గొడ్డలివేటు.. రామన్నపేటలో కాలుష్యపుకాటు
- రామన్నపేటలో అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు చర్యలు
- 2 లక్షల మందిపై తీవ్ర ప్రభావం
- వ్యవసాయ భూములు, జంతు, వృక్ష జాతులపైనా ఎఫెక్ట్
- పరిశ్రమ మధ్యలోంచే మూసీ ధర్మారెడ్డిపల్లి కాలువ
- వ్యతిరేకిస్తున్న స్థానికులు



మూసీ జన్మస్థలమైన అనంతగిరి అడవుల్లోనే దానికి మరణశాసనం రాస్తున్నది రేవంత్ సర్కార్. దామగుండంలో రాడార్‌స్టేషన్ పేరిట లక్షలాది వృక్షాలను నరికివేయబోతున్నది. ప్రజల ఆందోళనను, పర్యావరణవేత్తల అభ్యంతరాలను పెడచెవినపెట్టి నదినే ప్రశ్నార్థకం చేస్తున్నది. తొలి

తరువాయి 2లో

### ఉత్తర గాజాపై

## ఇజ్రాయెల్ బాంబుల వర్షం

- 87 మంది మృతి.. పాలస్తీనా అధికారుల వెల్లడి
- ఇరాన్‌పై దాడికి ఇజ్రాయెల్ సన్నాహాలు!
- దాడికి సంబంధించిన రహస్య పత్రాలు లీక్



న్యూయార్క్, అక్టోబర్ 20: ఉత్తరగాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. శనివారం రాత్రి నుంచి ఆదివారం వరకు కొనసాగించిన దాడుల్లో పలు గృహాలు ధ్వంసమయ్యాయని, 87 మంది ప్రజలు మరణించడమో, గల్లంతు కావడమో జరిగిందని పాలస్తీనా ఆరోగ్య శాఖ తెలిపింది. బీట్‌లాహియాలో ఇజ్రాయెల్ పదాతి దళాలు జరిపిన దాడుల్లో 40 మంది పౌరులు గాయపడ్డారని వెల్లడించింది. ఉత్తర గాజాలో శనివారం రాత్రి నుంచి

తరువాయి 2లో

## తీరనున్న కొత్త పేర్ల ప'రేషన్'?

* త్వరలో నమోదు ప్రక్రియడిజిటల్ కార్డులు కొలిక్కి రాగానే కీలక నిర్ణయం

హైదరాబాద్: ఒక కుటుంబానికి రేషన్ కార్డుంది.. రేషన్ మాత్రం భార్యాభర్తలకే వస్తోంది..వారి ఇద్దరు పిల్లలకు రావట్లేదు. మరో కుటుంబంలో మెట్టినింట రేషన్‌కార్డులో కోడలి పేరు చేరలేదు. అలాగని పుట్టినింట కార్డులోనూ లేదు. పెళ్లయి అత్తారింటికి

తరువాయి 2లో



# పత్తా లేని మంత్రుల కమిటీ నివేదిక..
# యాసంగి సీజన్‌లోనూ రైతుభరోసాకు ఏగనామం!

(మొదటిపేజీ తరువాయి)

పని చేయని కమిటీకి, పెట్టుబడి సాయం పంపిణీకి లింకు పెట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే వానకాలం రైతుభరోసాకు ఎగనామం పెట్టిన సర్కారు... ఇప్పుడు కమిటీ నివేదిక సాకుతో యాసం గి కూడా రాం రాం పలికే కుట్ర చేస్తుందేమో అనే అనుమానాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

**నివేదిక ఇంకెప్పుడు...?**

బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు పథకంలో అవకతవకలు జరిగాయని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసాలో మార్పుల కోసం జూలై 2న మంత్రులతో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబులను భాగస్వామ్యం చేసింది. ఈ కమిటీ రైతుల అభిప్రాయాలు సేకరించి 15 రోజుల్లో నివేదిక అందిస్తుందని, ఆ నివేదిక ఆధారంగా అసెంబ్లీలో చర్చించి రైతుభరోసా విధి విధానాలు ఖరారు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి గొప్పగా ప్రకటించారు. ఈ లెక్కన కమిటీ తన నివేదికను జూలై 17వ తేదీ నాటికి ప్రభుత్వానికి అందిజేయాలి. కానీ మరో వారం రోజులైతే కమిటీ ఏర్పాటు చేసి విజయవంతంగా నాలుగు నెలలవుతుంది. ఇప్పటికీ కమిటీ నివేదికకు దిక్కూదివాన లేదు. ప్రస్తుతానికి ప్రభుత్వంలో ఈ కమిటీ నివేదికపై ఎలాంటి చర్చ జరగడంలేదని తెలిసింది. ఈ కమిటీలోని మంత్రులు కూడా నివేదికకు సంబంధించి ఈ మధ్య కాలంలో సమావేశం కాలేదు.. చర్చించలేదు. అలాంటప్పుడు ఈ కమిటి నివేదిక ఇస్తుందా లేదా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**అభిప్రాయాలే సేకరించలేదు**

రైతులు, రైతు సంఘాల అభిప్రాయాల పేరుతో ప్రభుత్వం పెద్ద డ్రామాకే తెరతీసింది. ఉమ్మడి జిల్లాల వారీగా తొమ్మిది సమావేశాలు నిర్వహించి అభిప్రాయాలు సేకరించాలని నిర్ణయించింది. ఆ తర్వాత మంత్రులు, ప్రభుత్వం చేసిన హడావిడి అంతా ఇంతా కాదు. ఉరుకులు పరుగుల మధ్య హడావిడిగా నాలుగు సమావేశాలు నిర్వహించి ఆపేసింది. మిగిలిన ఐదు సమావేశాలకు మంగళం పాడేసింది. ఈ నేపథ్యంలో అసలు కమిటీ చేయాల్సిన అభిప్రాయ సేకరణే పూర్తి కాలేదు. అసెంబ్లీలో రైతుభరోసా అంశంపై కనీస చర్చ కూడా చేయలేదు.

**నివేదిక ఇచ్చేదెప్పుడు..**

రూ. 2 లక్షల లోపు రైతుల రుణమాఫీని డిసెంబర్‌లో పూర్తి చేసిన తర్వాత రైతుభరోసా గురించి ఆలోచిస్తామని మంత్రి తుమ్మల వెల్లడించారు. ఈ లెక్కన డిసెంబర్ వరకు రైతుభరోసా పెట్టుబడి సాయం అందదనేది సుస్పష్టం. ఆ తర్వాత మంత్రుల కమిటీ ఇచ్చే నివేదిక ఆధారంగా పంపిణీ చేస్తామని తెలిపారు. అలాంటప్పుడు ఈ కమిటీ భేటీ అయ్యేదెప్పుడు.. నివేదిక ఇచ్చేదెప్పుడు.. రైతులకు రైతుభరోసా ఇచ్చెదెప్పుడు అనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ పూర్తయ్యే సరికి యాసంగి కూడా ముగిసిపోతుందని, వానకాలం మాదిరిగానే యాసంగి రైతుభరోసా ఎగనామం ఖాయమనే అభిప్రాయాలు రైతుల్లో వ్యక్తమవుతున్నాయి.

# కేసీఆర్‌కే జనం జై..

హైదరాబాద్, అక్టోబర్ 20 (హైదరాబాద్): రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు శరవేగంగా మారుతున్నాయా? పది నెలల కాలంలోనే కాంగ్రెస్ పాలనపై ప్రజలు విసుగు చెందారా? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ప్రజాభిప్రాయం మారుతున్నదా? ఈ ప్రశ్నలకు అవుననే సమాధానం వినిపిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ప్రజలు బీఆర్ఎస్ వైపే ఉంటారని తేలింది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులపై కాంగ్రెస్ పార్టీ చేయించిన సర్వేలో ఈ విషయమే వెల్లడైనట్టు తెలిసింది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి డిసెంబర్ 7 నాటికి సరిగ్గా ఏడాది అవుతుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఏడాది పాలనపై రెఫరెండంగా జనంలోకి వెళ్తే ప్రజల నుంచి వచ్చే స్పందన, రాజకీయగా తమకు ప్రస్తుతం ఉన్న పట్టుపైన సర్వే నివేదికలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు బృందాన్ని, ఇంటలిజెన్స్ వర్గాలను ఆదేశించినట్టు తెలిసింది. హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై ఒకటి రెండ్రోజుల్లో తీర్పు వచ్చే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ బీ ఫాంపై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలందరిలో ఇప్పుడు దడ మొదలైంది. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే పరిస్థితేమిటన్న చర్చ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు సంబంధించిన పది నియోజకవర్గాల్లో జరుగుతున్నది. దీనికి తోడు రైతు రుణమాఫీ, మూసీ పునర్జీవం మీద ప్రతిపక్షాలు రాద్ధాం తం చేస్తున్న నేపథ్యంలో ఉప ఎన్నికలకు వెళ్లి ప్రజాక్షేత్రంలో సత్తా చూపితే ఒక్క దెబ్బతో అందరి నోళ్లు మూయించవచ్చనే ఆలోచన చేసినట్టు తెలిసింది. బీఆర్ఎస్ పార్టీ బీ ఫాం మీద గెలిచి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో రహస్యంగా ప్రజాభిప్రాయ సేకరణ చేసే కార్యక్రమాన్ని రేవంత్‌రెడ్డి సర్కా రు చేపట్టినట్టు తెలిసింది. సర్వేలో విస్తుపోయే ఫలితాలు వచ్చినట్టు ప్రభుతంలో కీలకంగా ఉన్నవారే చెప్తున్నారు. గ్రాఫ్ పడిపోతున్నదని, కేవలం పదినెలల పాలనలో ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవడం గతంలో చూడలేదని, తాము చేయించిన సర్వేలో ఇదే తేలిందని కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేత ఒకరు తెలిపారు. తెలంగాణలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఫలితాలు ఊహించని విధంగా వస్తాయని, కేసీఆరే అత్యంత బలవంతుడని తేలిపోతుందని చెప్తున్నారు. అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరిగితే బీఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవడం ఖాయమని చెప్తున్నారు. ఆరు గ్యారెంటీలు పూర్తిగా అమలు కాకున్నా, అమలు చేస్తున్న హామీలతో ప్రజల్లో సానుకూలత ఉన్నదని ఇంటెలిజెన్స్ నివేదికలు చెప్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలకు వెళ్తే ఫలితం అనుకూలంగా ఉంటుందా? ప్రతికూలంగా మారుతుందో తేల్చి చెప్పాలని కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్తను ఆదేశించినట్టు తెలిసింది.

**రహస్యంగా అభిప్రాయ సేకరణ**

ఈ నెల 10 నుంచి 15వ తేదీ వరకు గద్వాల, భద్రాచలం, స్టేషన్‌ఘన్‌పూర్, జగిత్యాల, బాన్సువాడ, చేవెళ్ల, పటాన్‌చెరు, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో రహస్యంగా తిరిగి ప్రజాభిప్రాయాలు సేకరించినట్టు తెలిసింది. ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, మహిళల నుంచి వివరాలను సేకరించినట్టు తెలిసిం ది.గ్రామీణ ప్రాంత నియోజకవర్గాల్లో రైతు రుణమాఫీ, ఆరు గ్యారెంటీల అమలుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉన్నట్టు సమాచారం. మెట్రో పాలిటన్ నగరంలోని నియోజకవర్గాల్లో హైడ్రా, ఎఫ్‌టీఎల్ కూల్చి వేతల మీద ప్రజలు అత్యంత ఆగ్రహంతో ఉన్నారని సర్వే తేల్చినట్టు తెలిసింది. సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వద్దకు వెళ్లాల్సిన బాధితులు ప్రభుత్వంపై నమ్మకం లేక ప్రతిపక్షపార్టీ బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వెళ్లడమే దీనికి అతిపెద్ద నిదర్శనమని చెప్తున్నారు. కొన్ని రోజులుగా తెలంగాణ భవన్‌కు తండోపతండాలుగా ప్రజలు వస్తుండడాన్ని సర్వే బృందాలు ప్రభుత్వానికి ఇచ్చిన నివేదికలో పేర్కొన్నట్టు విశ్వసనీయ సమాచారం. బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన అత్యం త సమర్థంగా పని చేస్తున్నదని, తెలంగాణ భవన్‌కు హైడ్రా, మూసీ బాధితులు, ఆశా వర్కర్లు, ఆటో డ్రైవర్లు, గ్రూప్ 1 అభ్యర్థులు క్యూ కడుతున్నట్టు నివేదించారు. నిజానికి వీళ్లంతా సీఎం క్యాంపు కార్యాలయానికి, సచివాలయానికి సీఎంను కలవటానికి వెళ్లాలి కానీ, తెలంగాణ భవన్‌కు వెళ్లి కేసీఆర్ కోసం ఆరా తీస్తున్నారు. ఆయనను ఆరాధిస్తున్నారని సర్వే సంస్థలు నివేదించినట్టు తెలిసింది. సోషల్ మీడియాలో 'కేసీఆర్ మళ్లీ రావాలి' అన్న వాదన పెరిగిందని, పదినెలల పాలనలో రేవంత్‌రెడ్డి సాధించింది శూన్యమని చెప్పినట్టు తెల్సింది. పార్లమెంటు ఎన్నికల వరకు అటు జాతీయ పార్టీగా బీజేపీని, కాంగ్రెస్‌ను చూసిన ప్రజలు ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూసి పెదవి విరుస్తున్నట్టు తేలింది. తెలంగాణలో రాజకీయంగా కేసీఆర్ బలంగా ఉంటేనే బాగుంటుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల్లో ఓడిన తరువాత కేసీఆర్ అత్యంత బలంగా మారారని, ఒక రకంగా రేవంత్‌రెడ్డికి రెడ్ అలెర్ట్ సంకేతాలే అందుతున్నాయని సర్వే ఫలితాలు వచ్చినట్టు తెలిసింది. ఇప్పటికిప్పుడు ఉప ఎన్నికలకు వెళ్తే మెజార్టీ ప్రజలు బీఆర్ఎస్‌కే మద్దతు ప్రకటించారని సర్వేలో తేలినట్టు తెలిసింది.

**స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రభావం**

రేవంత్‌రెడ్డి సర్కారుపై విపరీతమైన నెగిటివిటీ పెరిగిందని సర్వే సంస్థలు తేల్చిచెప్పినట్టు సమాచారం. గతంలో రాష్ట్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీకి అనుకూలంగా స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు వచ్చేవని కానీ, ఇప్పుడు ఆ పరిస్థితి కనిపించడం లేదని రేవంత్‌రెడ్డి కోసం పనిచేసే ఓ మీడియా సంస్థ నిర్వహించిన సర్వేలో తేలింది.

# అదానీతో కాంగ్రెస్ అధిష్ఠానం కుస్తీ.. సీఎం రేవంత్ దోస్తీ

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం అదానీతో దోస్తీ చేస్తున్నది. రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన అదానీ గ్రూపు ఇటీవలే ప్రతిపాదిత స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్ల విరాళం ఇచ్చింది. సిమెంట్ పరిశ్రమలో గుత్తాధిపత్యం కోసం ప్రయత్నిస్తున్న అదానీ గ్రూప్ అందులో భాగంగా రాష్ట్రంలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నది. రాష్ట్రంలో విద్యుత్తు, సిమెంట్, డాటా సెంటర్లు తదితర రంగాల్లో రూ. 12,400 కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ఈ ఏడాది జనవరిలో దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనమిక్ ఫోరం సదస్సు సందర్భంగా ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నది. అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. డాటా సెంటర్ ఏర్పాటుకు రూ. 5,000 కోట్లు, గ్రీన్ ఎనర్జీకి సంబంధించి రెండు పంప్ స్టోరేజ్ ప్రాజెక్టు (పీఎస్‌పీ)ల ఏర్పాటుకు రూ. 5,000 కోట్లు, రక్షణ రంగంలో ఆర్‌అండ్‌డీ ఎకోసిస్టం ఏర్పాటుకు రూ. 1000 కోట్లు, సిమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 1400 కోట్లు పెట్టుబడి పెట్టనున్నట్టు కంపెనీ తెలిపింది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నగూడెంలో 70 ఎకరాల్లో వచ్చే ఐదేండ్లలో ఏడాదికి 6 మిలియన్ టన్నుల సామర్థ్యంతో సిమెంట్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. అదానీ గ్రూపునకు సంబంధించిన అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటు చేయనున్న ఈ పరిశ్రమకు సంబంధించి ఇటీవల కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. అయితే, సిమెంట్ కంపెనీతో తమ జీవితాలు బుగ్గిపాలవుతాయని, ఎట్టి పరిస్థితిలో సిమెంట్ పరిశ్రమను అనుమతించేది లేదని స్థానికులు ఆందోళన చేపట్టారు. నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ స్థానిక అధికారులకు వినతిపత్రం సమర్పించారు. సిమెంట్ పరిశ్రమల ఏర్పాటులో దూకుడుగా వ్యవహరిస్తున్న అదానీ గ్రూప్ ఇప్పటికే ఏటా 70 మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో అల్ట్రాటెక్ తరువాత దేశంలోనే రెండో అతిపెద్ద సిమెంట్ ఉత్పత్తిదారుగా ఎదిగింది. రాష్ట్రంలో సిమెంటు పరిశ్రమ ఏర్పాటు ద్వారా కంపెనీ ఉత్పత్తి సామర్థ్యం మరింత పెరగనున్నది.

* **అదానీకి ప్రభుత్వం రెడ్‌కార్పెట్**

రాష్ట్రంలో విద్యుత్తు పంపిణీ వ్యవస్థను అదానీ గ్రూప్‌కు ప్రభుత్వం అప్పగిస్తున్నట్టు వార్తలు వెలువడడం, ఇటీవలే పాతబస్తీ ప్రాంతంలో ఆ గ్రూప్‌కు చెందిన కొందరు సిబ్బంది ఇండ్లలో కరెంటు మీటర్ల వివరాలు సేకరించడంతో స్థానికులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది మరువకముందే సిమెంట్ పరిశ్రమ ఏర్పాటు సన్నాహాలు మొదలు కావడం గమనార్హం. క్రమంగా రాష్ట్రంలో అదానీ వ్యాపార కార్యకలాపాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎర్రతివాచీ పరుస్తున్నట్టు స్పష్టమవుతున్నది. పరిశ్రమల ఏర్పాటు వల్ల ఉద్యోగావకాశాలు పెరిగే అవకాశం ఉన్నప్పటికీ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిత్యం విమర్శలు గుప్పించే కంపెనీతోనే రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందాలు చేసుకోవడం అనుమానాలకు తావిస్తున్నది. గౌతమ్ ఫౌండేషన్ తరపున గౌతమ్ అదానీ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి స్కిల్ యూనివర్సిటీకి రూ. 100 కోట్లు విరాళం ఇచ్చారు. ఒక కంపెనీ ప్రభుత్వానికి ఇంత భారీస్థాయిలో విరాళం ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశమైంది. వ్యాపార కార్యకలాపాలు మొదలు కాకముందే రూ. 100 కోట్లు విరాళం ఇవ్వడంపై పలువురు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.

**నోరు మెదపని రాహుల్‌గాంధీ**

మోదీ ప్రభుత్వం ప్రజల సొమ్మును అదానీ గ్రూప్‌కు దోచిపెడుతున్నదని పదేపదే విమర్శిస్తున్న కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ రాష్ట్రంలో అదానీ వ్యాపారాలపై మాత్రం నోరు మెదపడంలేదు. జాతీయస్థాయిలో కాంగ్రెస్ పెద్దలు అదానీని వ్యతిరేకిస్తుంటే, రాష్ట్రంలో మాత్రం ఆ పార్టీ ప్రభుత్వం వారితో దోస్తీ చేస్తుండడం గమనార్హం.

# నల్లమలలో మళ్లీ యురేనియం అలజడి!

(మొదటిపేజీ తరువాయి)

వ్యక్తంకావడంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజాగా అటమిక్ మినరల్ డెవలప్‌మెంట్ ఆఫ్ ఎకో ఆపరేషన్ అండ్ రీసెర్చ్ సంస్థ నోటిపై చేయడంతో మరోసారి రెండు తెలుగు రాష్ట్రాల్లో యురేనియం తవ్వకాలపై మళ్లీ అలజడి నెలకొన్నది.

**అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో ..!**

అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్)లో యురేనియం నిల్వలు ఎక్కడెక్కడ ఉన్నాయన్న దానిపై సర్వే చేపట్టే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఏమిటో స్పష్టం చేయాలని కేంద్రం 2020 మేలో కోరింది. ఢిల్లీలో జరిగిన కేంద్ర అటవీ, పర్యావరణ మంత్రిత్వశాఖ అటవీ సలహా మండలి సమావేశంలో ఏటీఆర్ పరిధిలో ప్రతిపాదిత యురేనియం నిల్వల సర్వే, వెలికితీత అంశం చర్చకు వచ్చింది. ఈ విషయంపై రాష్ట్ర వన్యప్రాణి మండలి నిర్ణయమేమిటో నివేదిక రూపంలో తమకు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

నల్లమల అటవీ ప్రాంతంలో యురేనియం నిక్షేపాల అన్వేషణ కోసం 200, 300 మీటర్ల లోతున అటవీ ప్రాంతవ్యాప్తంగా నాలుగు వేల బోర్లు వేస్తామని, దాదాపు ఐదేండ్లపాటు ఈ సర్వే ప్రక్రియ సాగించేందుకు అనుమతివ్వాలంటూ 2019లో అటమిక్ మినరల్ డైరెక్టరేట్ (ఏఎండీ) నుంచి ప్రతిపాదనలు వచ్చాయి. 2016 నాటి ప్రతిపాదనకు భిన్నంగా ఈ కొత్త ప్రతిపాదన ఉండటంతో తెలంగాణ అటవీ సలహా మండలి తిరస్కరించింది. ఈ కొత్త ప్రతిపాదనలను పరిశీలించలేమని, వీటివల్ల అడవితోపాటు జంతువులు, వృక్షాలకు నష్టం వాటిల్లుతుందని తెలంగాణ అటవీశాఖ స్పష్టం చేసింది.

# 40 వేలకే నాలుగు ఎకరాలు.. అటవీ భూములకు నకిలీ పట్టాలు

(మొదటిపేజీ తరువాయి)

దీంతో మూకుమ్మడిగా పట్టాలు పొందిన వారంతా ములుగు జిల్లా కేంద్రంలోని మరో బ్యాంకుకు వెళ్లి రుణాలు పొందుతున్నట్టు సమాచారం. సదరు బ్యాంకు మేనేజర్ నాలుగు ఎకరాల భూమికి రూ.లక్షా 30 వేల చొప్పున వ్యవసాయ రుణాలు మంజూరు చేసి, ఇన్సూరెన్స్ కింద రూ.30 వేల చొప్పున కట్ చేస్తున్నట్టు తెలిసింది. పట్టా వచ్చిన భూమి ఎక్కడ ఉందో తెలియని సంబంధిత వ్యక్తులు వచ్చిన రుణం ఇంతకు ఇంత నయం అనుకొని బ్యాంకు మేనేజర్ చెప్పిన దానికి ఒప్పుకొని ఇచ్చిన రుణాలను తీసుకుంటున్నట్టు చర్చ జరుగుతున్నది. ప్రస్తుతం రుణాలు పొందిన వ్యక్తులు మరికొందరికి సైతం పట్టాలు అందిస్తామని చెప్పి గ్రామాల్లో బృందాలుగా ఏర్పడి డబ్బులను వసూలు చేస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పూర్తి స్థాయిలో విచారణ చేపడితే పోడు పట్టాల అక్రమ జారీ దందా వెలుగులోకి రానున్నది.

**పాత తేదీలతో పాస్ పుస్తకాలు**

వరంగల్, హైదరాబాద్ కేంద్రంగా కొందరు మధ్యవర్తులు ముఠాగా ఏర్పడి ఈ దందాను నడిపిస్తున్నారు. పాత తేదీల ప్రకారం పాస్ పుస్తకాలను గిరిజనేతరులకు గుట్టుచప్పుడు కాకుండా పట్టాలను చేయించి ఇస్తున్నారు. మధ్యవర్తుల ద్వారా నాలుగు ఎకరాల భూమిని రూ.40 వేల చొప్పున చెల్లించి హైదరాబాద్ కేంద్రంగా పట్టాలు చేయించుకుంటున్నట్టు ఆయా గ్రామాల్లో జోరుగా ప్రచారం జరుగుతున్నది. ఈ పట్టాలు పొందిన గిరిజనేతరులు బ్యాంకుల్లో రుణాలు కూడా పొందుతున్నారు.

# మూసీ మోసం.. హైదరాబాద్‌లో సుందరీకరణ.. యాదాద్రిలో కాలుష్యీకరణ

(మొదటిపేజీ తరువాయి)

* **అడుగుపైనే గొడ్డలివేటు వేస్తున్నది. నదికి పురిట్లో పాతరేయడమేనా పునరుజ్జీవం?**

నల్లగొండ జిల్లా రామన్నపేటలో మూసీతీరంలో డ్రైపోర్ట్, లాజిస్టిక్ పార్క్ పెడ్తామని భూములు సేకరించిన అదానీ సంస్థ.. ఇప్పుడు సిమెంట్ ఫ్యాక్టరీకి సిద్ధమైంది. కొత్త దోస్తుకు వంతపాడుతున్న రేవంత్ సర్కార్.. అందుకు అన్ని అనుమతులూ ఇచ్చింది. 2 లక్షల మంది ప్రజల అన్నంలో బూడిదబోసే ఆ పరిశ్రమను స్థానికులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాగునీటికి, పొలాలకు ఆధారమైన నీళ్లు కలుషితం అవుతాయన్నది వారి ఆందోళన. కానీ ప్రభుత్వం చెవినపెట్టడం లేదు. నల్లగొండ ప్రజలు మూసీ మురికినీళ్లు తాగాల్నా అని ప్రశ్నిస్తున్న సీఎం.. అదే జిల్లాలో నదిని మరింత కాలుష్యమయం చేసే పరిశ్రమకు మద్దతిస్తున్నారు.ముక్కుమూసుకునేలా చేయడమేనా మూసీ ప్రక్షాళన?


# ఈవీ రంగంలో అద్భుతం..

(మొదటిపేజీ తరువాయి)

ఆటోమొబైల్ సంస్థ రెనాల్ట్ తయారు చేసిన రెండు 'ట్విజీ 80' మోడళ్ల పనితీరును పరీక్షించారు. ఈ పరీక్షకు ముందు ఆ రెండు కార్ల బ్యాటరీల్లోని శక్తి సాంద్రతను నమోదు చేసుకున్నారు. వాటిలో 96% శక్తిని కలిగివున్న అన్‌మాడిఫైడ్ కారు 2 గంటల 20 నిమిషాల్లో 45 మైళ్ల దూరం ప్రయాణించిన తర్వాత బ్యాటరీ పూర్తిగా డిశ్చార్జి కావడంతో ఆగిపోయింది కానీ, 'ఈక్యాట్' పవర్ జనరేషన్ సిస్టమ్‌ను అమర్చిన మాడిఫైడ్ కారు మాత్రం అద్భుతమైన పనితీరును కనబర్చింది. బ్యాటరీలో 62% శక్తి సాంద్రతను కలిగివున్న ఆ కారు నిరంతరాయంగా 6 గంటల్లో 124 మైళ్ల దూరం ప్రయాణించిన తర్వాత శక్తి సాంద్రత 83 శాతానికి పెరిగింది. ఇది ఆ వాహన పరీక్ష ప్రారంభమైనప్పుడు బ్యాటరీలో ఉన్న శక్తి కంటే 33% అధికం. ఈ కారులో అమర్చిన 'ఈక్యాట్' పవర్ జనరేషన్ సిస్టమ్‌ను లియోనార్డో కార్పొరేషన్ అభివృద్ధి చేసింది. నడుస్తున్న ఎలక్ట్రిక్ వాహనం బ్యాటరీని 'ఈక్యాట్' టెక్నాలజీతో నిరంతరాయంగా చార్జింగ్ చేయవచ్చని, తద్వారా ఆ వాహనం ఇంధనంతో పనిలేకుండా ఎలాంటి ఉద్గారాలను వెలువరించకుడా అపరిమిత దూరం ప్రయాణించగలుగుతుందని ఆ కంపెనీ చెప్తున్నది.

# తీరనున్న కొత్త పేర్ల ప'రేషన్'?

(మొదటిపేజీ తరువాయి)




వెళ్లాక ఆమె పేరును పుట్టింటి కార్డులోంచి తొలగించారు... సంవత్సరాలుగా ఉన్న ఈ సమస్యకు త్వరలో పరిష్కారం లభించనున్నట్లు పౌరసరఫరాలశాఖ వర్గాల సమాచారం. రేషన్‌కార్డుల్లో అర్హులైన కొత్త కుటుంబ సభ్యుల పేర్లను చేర్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిసింది. ''ఫ్యామిలీ డిజిటల్ కార్డుల అంశం కొలిక్కి రాగానే ఈ విషయంపై కీలక నిర్ణయం ఉంటుంది. ఇప్పటికే ఉన్న రేషన్ కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను చేర్చే ప్రక్రియ మొదలవుతుంది. ఆ తర్వాత నూతన రేషన్ కార్డులకు దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది' అని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

* **రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో 11.08 లక్షల దరఖాస్తులు...**

రేషన్ కార్డుల్లో అర్హుల పేర్లను చేర్చాలని రాష్ట్రంలో లక్షల కుటుంబాలు మీసేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నాయి. ప్రభుత్వ అనుమతి లేకపోవడంతో పౌరసరఫరాల శాఖ ఇన్నాళ్లూ వాటిని పరిశీలించలేదు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 11.08 లక్షల దరఖాస్తులు అందాయి. వాటిని ఆమోదిస్తే ప్రభుత్వంపై ఎంత భారం పడుతుందన్న విషయంపై అధికారులు నివేదిక ఇచ్చారు. నెలకు సుమారు 9,890 టన్నుల బియ్యం అదనంగా కావాల్సి ఉంటుందని.. రూ.37.40 కోట్ల భారం పడుతుందని పౌరసరఫరాల శాఖ అధికారులు అంచనా వేసినట్లు తెలిసింది. తొలుత ఫ్యామిలీ డిజిటల్ కార్డులు వచ్చాక.. ప్రస్తుత రేషన్ కార్డులు, అందులోని లబ్ధిదారుల సమాచారం అంతా అందులో చేరిపోయేలా సాఫ్ట్‌వేర్‌ను రూపొందించనున్నట్లు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డుతో రేషన్ దుకాణానికి వెళ్లి అక్కడ క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే చాలు..ఆ కుటుంబానికి ఏ సరకులకు, ఎంత పరిమాణానికి అర్హత ఉంది అన్న వివరాలు తెలిసిపోతాయి. ఆ మేరకు రేషన్ ఇస్తారు. తర్వాత అర్హత కలిగిన కుటుంబ సభ్యులను చేర్చే దరఖాస్తుల్ని పరిశీలించి ఆమోదిస్తే.. వారి సమాచారం కూడా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల్లో చేరిపోతుందని పౌరసరఫరాల శాఖ వర్గాలు తెలిపాయి.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఘట్ కేసర్, (ప్రజా స్ఫూర్తి ): ఘట్ కేసర్ పట్టణం లోని ఉన్నత పాఠశాలలో 199091లో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడ లోని తులిప్స్ గ్రాండ్ లో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు కలుసుకొని ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని వారి జీవన స్థితిగతులను పంచుకొని రోజంతా ఆనందంగా గడిపారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం అనాటి ఉపాధ్యాయులను శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మారయ్య, పోచిరెడ్డి, భద్రారెడ్డి, రమేష్, కృపానందం, లక్ష్మీనరసమ్మ, పూర్వవిద్యార్థులు పి.చంద్రశేఖర్, లంబ శ్రీనివాస్ యాదవ్, ఇంతియాజ్ అహ్మద్, వై.భాష, ఎన్.బాలరాజ్, ఎల్. చంద్రశేఖర్, బి. బాలరాజు, బి.మల్లేష్, జి.ప్రవీణ్ కుమార్, వై.రమేష్, డి.రవి, ఎస్.బుచ్చిరెడ్డి, బి. కృష్ణకుమార్, పి.సురేష్ కుమార్, పి.చంద్రశేఖర్ ఉన్నారు.

## పాలేరు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పొంగులేటి శీనన్న బాధ్యత

**- కేబీఆర్ నగర్ పర్యటనలో దయాకర్ రెడ్డి**



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం : పాలేరు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం కోసం 24 గంటలూ తాము అందుబాటులోనే ఉంటామని, ఏ క్షణం వారు పిలిచినా పలుకుతామని... ఖమ్మం, పాలేరులోని రెండు క్యాంపు కార్యాలయాలు ఎల్లవేళలా తెరిచే ఉంటాయని... బాధితులు ఏ క్షణమైనా తలుపుతటొచ్చని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబూరు దయాకర్ రెడ్డి మరోమారు స్పష్టంగా తెలియజేసిన్నారు.పలు రకాల సమస్యలతో బాధపడుతూ నిత్యం ఎంతోమంది బాధితులు పొంగులేటి శీనన్న కార్యాలయం తలుపుతడుతున్నారని, వెంటనే న్యాయపరమైన సమస్యలన్నింటికీ తక్షణమే పరిష్కారం చూపించి పంపిస్తున్నామని దయాకర్ రెడ్డి తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ఇబ్బందులకు గురైన ఖమ్మం రూరల్ మండలం పెద్దతండా గ్రామపంచాయతీ పరిధిలోని కేబీఆర్ నగర్ రెండు,మూడు కాలనీలలో దయాకర్ రెడ్డి ఆదివారం పర్యటించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ రూరల్ మండల నాయకులు పాల్గొన్నారు.

## రైతన్నను అరిగోస పెడుతున్న రేవంత్ సర్కార్

**- ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా**



ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: అధికారంలోకి వచ్చిన నాటి నుంచి హామీలను అమలు పరచకుండా రాష్ట్రంలో రేవంత్ సర్కారు రైతన్నను అరిగోస పెడుతుందని బిఆరెస్ నాయకులు అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు ముస్తాబాద్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రెస్ మీట్ పెట్టి రైతులకు వానాకాలం రైతు భరోసా ఇవ్వడం లేదని చెప్పడం జరిగిందని, అధికారంలోకి రావడానికి అనేక హామీలు ఇచ్చి, తీరా గద్దెనెక్కాక ప్రభుత్వం అమలు చేయకుండా మొండి చేయి చూపుతుందని మండిపడ్డారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం ఎకరాకు 5వేల రూపాయల చొప్పున సంవత్సరానికి 10,000 రూపాయలు ఇచ్చిందని, కానీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా పేరుతో ఎకరాకు 15వేల చొప్పున సంవత్సరానికి ఇస్తామని చెప్పి ఇప్పుడు అమలు పరచకుండా దగా చేస్తుందని అన్నారు. హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని, లేకపోతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులున్నారు.

# పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది , అధికారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలి

*** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**




ప్రజాస్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది , అధికారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్ ఆధ్వర్యంలో కొత్తగూడెం సబ్ డివిజన్లోని పోలీసు అధికారులు , సిబ్బందికి వ్యక్తిగత జీవితంలో , ఉద్యోగ జీవితంలో పని ఒత్తిడిని ఏ విధంగా తగ్గించుకోవాలో తెలియజేసే విధంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని పీఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు పాల్గొని ఇటీవల జిల్లా పోలీస్ శాఖలో జరుగుతున్న కొన్ని సంఘటనల దృష్ట్యా పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది, అధికారులలో మానసికంగా దృఢంగా ఉండేందుకు జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కొత్తగూడెం డిఎస్పి తెలిపారు.ఈ కార్యక్రమంలో నిపుణులైన జవ్వాది వెంకటేశ్వరరావు , అధికారులు, సిబ్బందికి ఒత్తిడిని తగ్గించుకోవడంపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్పీ మాట్లాడుతూ ఎంత పెద్ద సమస్యనైనా పరిష్కరించుకునే విధంగా మార్గాలను ఎంచుకుని ధైర్యంగా ముందుకు సాగాలని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడిని పెంచుకుని అనవసరంగా ఆరోగ్య సమస్యలు తెచ్చుకోవద్దని తెలిపారు.పనులను వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసుకుంటే ఒత్తిడి పెరిగే అవకాశం ఉండదని తెలియజేసారు. శారీరకంగా కూడా దృఢంగా ఉండేటందుకు ప్రతిరోజు వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 3టౌన్ సీఐ శివ ప్రసాద్ ,ఇతర పోలీసులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాజాపేటలో టిఆర్ఎస్ పార్టీ ధర్నా

**అన్ని రంగాల్లో ప్రభుత్వం విఫలం : సట్టు తిరుమలేష్**



రాజాపేట, (ప్రజాస్ఫూర్తి) : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు గడుస్తున్నప్పటికీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కటి నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలను ఇబ్బందులను గురి చేస్తున్నదంటూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపులో భాగంగా ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి ఆదేశాశాలతో రాజపేటలో జాతిపిత మహాత్మా గాంధీ చౌదరిస్తా దగ్గర ధర్నా కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రైతులకు వానాకాలం సంబంధించిన పెట్టుబడి సాయం రైతు బందును వెంటనే మంజూరి చేయాలని వారి ఖాతాలో డబ్బులు వేయాలని డిమాండ్ చేసారు . రైతులకు నాణ్యమైన కరెంటు సబ్సిడీ విత్తనాలు రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలం అయ్యిందని విమర్శించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని అన్నారు . ఈ కార్యక్రమంలో రాజాపేట అధ్యక్షులు బెడిద వీరేశం, తాజా మాజీ జెడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, మాజీ సర్పంచి మధుసూదన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కాకల ఉపేందర్, తిరుపతి రెడ్డి, టిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు పల్లె సంతోష్, గుంటి కృష్ణ, లక్ష్మణ్ నాయక్, దేవ్లా నాయక్, కరీం, పుల్లయ్య, గుర్రం నరసింహులు, రామిండ్ల నరేందర్ ,బిల్ల కుదురు రాజు, కార్తీక్, నేరోళ్ల మల్లేష్, బాలరాజు, చెరుకు కనకయ్య, గుర్రం బాబు, గొల్లల రవి, భగత్ సింగ్, తాడూరి రవి, తుంగ అక్షయ్ గంధ మల్ల సురేష్, వరిమడ్ల బాలకృష్ణ, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి విధానాలను పట్ల వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## రాజ్యాధికారం దిశగా ముదిరాజులు ఎదగాలి

**- కుషాయిగూడలో ఘనంగా అలాయ్-బలాయ్ కార్యక్రమం**




ప్రజాస్ఫూర్తి , కాప్రా : తెలంగాణలో అత్యధిక జనాభా ఉన్న ముదిరాజులు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత ఎదగాలని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ముదిరాజ్, పార్లమెంట్ సభ్యుడు ఈటెల రాజేందర్, ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. దసరా పండుగ ఉత్సవాలను పురస్కరించుకొని కుషాయిగూడ ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం చక్రిపురంలోని సిరి గార్డెన్ లో నిర్వహించిన అలాయ్ బలాయ్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు. ముదిరాజుల సంక్షేమానికి , సమస్యల పరిష్కారానికి తాము ఎల్లవేళలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ముదిరాజుల ఐక్యతే వారిని అభివృద్ధి దిశగా నడిపిస్తుందని వారు స్పష్టం చేశారు. ముదిరాజుల ఆత్మ గౌరవ భవనాల నిర్మాణానికి తమ వంతు సాయం చేస్తామన్నారు. అయితే స్థలాలు ఉంటే భవన నిర్మాణానికి నిధులను అందజేస్తామని వెల్లడించారు. ఇక ముదిరాజ్ విద్యార్థుల విద్య , వైద్యం తదితర సౌకర్యాల కల్పనలో ముందుంటామన్నారు. ఈ సందర్భంగా మన ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్ , కాంగ్రెస్ నాయకుడు నీలం మధు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర యువత అధ్యక్షులు పండుగ బాలు ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు కృపాసాగర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు మోర రవికాంత్ ముదిరాజ్, తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడిన వర్గంలో ఉన్న ముదిరాజులను బిసి డి నుంచి బిసి ఏ గ్రూపులోకి మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలన్నీ ముదిరాజులను విస్మరించాయని, రాజకీయంగా ఎలాంటి అవకాశం కల్పించలేదన్నారు. రాజ్యాధికారం కోసం ముదిరాజులు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజుల సంక్షేమానికి సమస్యల పరిష్కారం కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం ప్రతినిధులు కీసర గుట్టలో రెండు ఎకరాల భూమిని, శాశ్వత భవన నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులను ఇవ్వాలని, తమ ఈ విజ్ఞప్తిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరుతూ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఇక గత మూడేళ్లుగా అలాయి బలాయి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కుషాయిగూడ ముదిరాజ్ సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొంతు శ్రీదేవి, ముదిరాజ్ సంఘం నాయకులు గణేష్ ముదిరాజ్ , నగేష్ ముదిరాజ్ , విజయ్ ముదిరాజ్ , కుషాయిగూడ ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు పిట్టల నాగరాజు ముదిరాజ్, గడ్డల పాండు ముదిరాజ్, ప్రేమ్ ముదిరాజ్ , శేఖర్ ముదిరాజ్ , యాదగిరి ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ , ముదిరాజ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టిజన్ ఉద్యోగుల రెగ్యులర్ చేయాలని ఎమ్మెల్యేకు వినతి



ప్రజాస్ఫూర్తి, నాగారం: విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ ఆదివారం నాగారం మండల కేంద్రంలో ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఆర్టిజన్ కన్వర్షన్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ మే డే మారయ్య మాట్లాడుతూ విద్యుత్ శాఖలో ఆర్టిజన్ ఉద్యోగులు 18 నుంచి 20 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారని వారి సేవను గుర్తించి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ కన్వీనర్ సంకేపల్లి దయాకర్, తుంగతుర్తి డివిజన్ ఉపాధ్యక్షులు నీలం సైదులు, తుంగతుర్తి సెక్షన్ లీడర్ గో రోజు మల్లాచారి, నాగారం సెక్షన్ లీడర్ ఇరుగు రామస్వామి, తిరుమలగిరి సెక్షన్ లీడర్ లకావత్ బాలాజీ, మీడియా ఇంచార్జ్ గద్దల జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



ప్రజాస్ఫూర్తి, నాగారం: నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో ఆదివారం తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామిల్ పిఎసిఎస్సి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలిదళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తోడుసు లింగయ్య యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ పాలపు చంద్రశేఖర్ , సీఈఓ పి విజయ్ కృష్ణారెడ్డి , డైరెక్టర్లు గుంటకల్ అశోక్ రెడ్డి , రావుల సత్తయ్య, పంది అవిలయ్య శంకరయ్య , కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు యలమకంటి సోమన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు కసిరెడ్డి రామ్ రెడ్డి, పానుగంటి నరసింహారెడ్డి, ఎండోమెంట్ డైరెక్ట గట్టు లక్ష్మీకాంత్, బత్తుల కరుణాకర్ , మందుల వెంకన్న, నాతి వెంకన్న , కలట్లపల్లి రమేష్, వల్లాల భాను తదితర నాయకులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుంది

*** ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**




ప్రజాస్ఫూర్తి , కాప్రా : రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో సంక్షేమం, అభివృద్ధినే లక్ష్యంగా ప్రజా పాలన సాగుతుందని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయన్నారు. ఇవి రెండూ కూడా మరింత పారదర్శకంగా ప్రజలకు చేరవేసేందుకే రాష్ట్రంలో సరికొత్తగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్టుగా చెప్పారు. ఉప్పల్ నియోజకవర్గంలోని కాప్రా డివిజన్ లో డివిజన్ అధ్యక్షులు నాగశేషు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పరమేశ్వర్ రెడ్డి ,కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు.అభివృద్ధి, సంక్షేమం పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీలు కీలక పాత్రను పోషించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి సూచించారు. ప్రభుత్వ ఆలోచనలకు, లక్ష్యాలకు అనుగుణంగా ఈ కమిటీలు పనియాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాప్రా కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివ మణి ,ధనపాల్ రెడ్డి ,సీత రామ్ రెడ్డి ,డివిజన్ అధ్యక్షుడు నాగ శేషు , కాంగ్రెస్ ప్రశాంత్ గౌడ్, అరుణ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగుల సమారాధన నభూతో న భవిష్యత్

- జె ఏ సి సెక్రటేరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు




ప్రజాస్ఫూర్తి, ఖమ్మం : నవంబర్ నెల 3వ తేదీన ఖమ్మం లో జరప తలపెట్టిన సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టి జి ఇ జె ఏ సి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం టి ఎన్ జి ఓస్ జిల్లా కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సకల ఉద్యోగుల సమ్మేళనం ప్రాధాన్యత వివరించారు. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించే సామూహిక సకల ఉద్యోగుల సమ్మేళనంలో ప్రస్తుతం జరుగుతున్న కుల, మత వనబోజనాలకు అతీతంగా కుల, మత, ఉన్నత, కింద స్థాయి ఉద్యోగులనే తారతమ్యం లేకుండా ఐక్యంగా కలిసి మెలిసి జరుపుకుంటారని తెలిపారు. వన బోజనాల కార్యక్రమంతో పాటుగా రాష్ట్ర స్థాయిలో పేరున్న కళాకారులతో శాస్కృతిక కార్యక్రమాలు, వివిధ విభాగాల్లో పలురకాల క్రీడా పోటీలు మహిళలు, పురుషులకు విడివిడిగా నిర్వహిస్తున్నమన్నారు. ఇందులో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర స్థాయిలో ఉమ్మడి జిల్లాల నుండి జె ఏ సి నాయకులు పాల్గొంటారని చెప్పారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నప్పటికీ పరిసర జిల్లాలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ నివాసాలని ఖమ్మం లో ఏర్పాటు చేసుకున్నందున కార్యక్రమానికి సుమారు 10 నుండి 15 వేల మంది హాజరావుతారని అంచనా వేస్తున్నట్లు వివరించారు. అలాగే జె ఏ సి లో భాగస్వామ్యం కలిగిన రాష్ట్ర స్థాయిలో, జిల్లా స్థాయిలో ఉన్న ఉద్యోగ సంఘాల నాయకులు, భాద్యులు ఈ కార్యక్రమానికి హాజరావుతున్నారని ఆఫీస్ సభార్డినేట్ నుండి గెజిటెడ్ ఉద్యోగాల్లో ఉన్న వారు వారి, వారి కుటుంబాలతో అధిక సంఖ్యలో పాల్గొంటారని చెప్పారు.

*** ఇంచార్జీల నియామకం**

దీన్ని విజయ వంతం చేసేందుకు అన్ని విభాగాలకు ఇంచార్జీలు నియమించిన్నట్లు చెప్పారు. అతిదుల స్వాగతం, పార్కింగ్, భోజనాలు, అతిధులకు వసతి, సంస్కృతిక విభాగం ఏర్పాట్లు, అతిదుల సన్మానం వంటి భోజనాల్లో శాఖహారం, నాన్ వెజ్, పూజ వంటి 20రకాల విభాగాలకు ప్రత్యేకంగా ఒక్కోదానికి నలుగురేసి ఇంచార్జీలను నియమించినట్టి అయన వివరించారు.

*** నభూతో నా భవిషత్ ...**

ఖమ్మం లో సకల ఉద్యోగుల ఆధ్వర్యంలో జరపతలపెట్టిన సకల ఉద్యోగుల సమ్మేళనం యావత్ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోతుందని ఏలూరి పేర్కొన్నారు. అన్ని డిపాట్టుమెంట్లు ఇందులో భాగస్వామ్యం అవుతునందున కింది స్థాయి నుండి ఉన్నత స్థాయి ఉద్యోగులు కుటుంబాలతో పాటుగా హాజరావుటారని ఈ కారణంగా కార్యక్రమం విజయవంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2018 లో ఇలాంటి కార్యక్రమంలో విజయవంతమైందని అలాంటి కార్యక్రమం ఏడేళ్ల తర్వాత జరుగుతోందని ఉద్యోగులంతా విజయవంతం చేయాలని అత్యంత పట్టుదలతో ఉన్నారని ఇది జిల్లా ఉద్యోగుల ఐక్యతకు నిదర్శనమని చెప్పారు... ఈ కార్యక్రమంలో జె ఏ సి నాయకులు కొణిదెన శ్రీనివాస్, జమ్మి ఎస్ జయపాల్, గుంటుపల్లి శ్రీనివాస్, కాస్తాల సత్యనారాయణ, ఎం వేలాద్రి, మల్లెల రవీంద్ర, రాజేష్, కొమరగిరి దుర్గాప్రసాద్, చందాకాని రమణ యాదవ్ , శ్రీధర్ సింగ్, బుసా చంద్రశేఖర్, గంగవరపు బాలకృష్ణ, వల్లపు వెంకన్న, ఎర్రా రమేష్, పి నాగేశ్వరరావు, డాక్టర్ రత్నాకర్, దేవరకొండ సైదులు, మట్టా శ్రీను, కె కృష్ణారావు, విజయ్, శ్రీనివాసరావు, ఏలూరి కొనార్, తాళ్లూరి శ్రీకాంత్, సగ్గుర్తి ప్రకాష్, జంగం లక్ష్మణరావు, పెద్దినేని రాధాకృష్ణ, రవిచంద్ర,ఆంజనేయులు, బిక్కునాయక్, వెంటేశ్వర్లు, వేణు, లలిత కుమారి, వీణా కుమారి, సుమమాలిని, ప్రమీల, తదితరులు పాల్గొన్నారు.

## వినూత్న పరిశోధనలతో నూతన ఉరవడికి నాంది పలకాలి

* విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు.



ఘట్ కేసర్, ప్రజా స్ఫూర్తి : ప్రతి విద్యార్థి ప్రపంచ దేశాలకు దీటుగా వినూత్న పరిశోధనలు జరిపి నూతన వరవడికి నాంది పలకాలని విజ్ఞాన్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అప్పారావు నాయుడు తెలిపారు. ఘట్ కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ లోని విజ్ఞాన్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కైరోస్ 2కె24 టెక్నికల్ ఫెస్ట్ శనివారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రతిభ పాటలను వెలికి తీసి వారి ఉజ్వల భవిష్యత్ కు బాటలు వేసేందుకు కైరోస్ 2కే24 టెక్నికల్ పేస్ట్ ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. విద్యార్థుల శాస్త్ర, సాంకేతిక పరిశోధనలు, ఆలోచనల నివృత్తికై సహచరులు, నిపుణులతో పంచుకునేందుకు ఈ వేదిక ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. వినూత్న భావనలను విజువలైజ్ చేసేందుకు గాను అత్యాధునిక ప్రాజెక్టులు, ఫోటో లైట్లను ప్రదర్శించారు. విద్యార్థుల తమ పరిజ్ఞానాన్ని థ్రిల్లింగ్ టెక్నికల్ క్విజ్, ప్రోగ్రామింగ్ నైపుణ్యాలను సవాల్ చేసే కోడింగ్ పోటీలు, ఉత్తేజకరమైన, సాహసోపేతమైన ట్రెజర్ హంట్, ఈ టెక్నికల్ ఈవెంట్, పేపర్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, ప్రాజెక్ట్ ఎక్స్ ఫో, బకర్స్, ఇ గేమ్, క్లూ మైనింగ్ పోటీలలో పాల్గొని ప్రదర్శించి బహుమతులను గెలుచుకున్నారు. విజేతలైన విద్యార్థులకు ప్రిన్సిపాల్ అప్పారావు నాయుడు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ ఓ డీ శాంతి, అధ్యాపకులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

## పాలేరు వేదికగా మాదిగల ఐక్యత ఆత్మీయ సమావేశం.!

- మాదిగల ఐక్యత మా లక్ష్యం



ప్రజాస్ఫూర్తి, ఖమ్మం : పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం క్రాస్ రోడ్ జి.వి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం లో ఉన్న నాలుగు మండలాల పరిధిలోని గ్రామాల నుండి మాదిగల ఐక్య వేదిక తోలి సమావేశం కి పెద్ద ఎత్తున తరలివచ్చారు. మాదిగల ఐక్య వేదిక విది విధానాలు చర్చించుకున్నారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గంలో మాదిగలు ఇంకా వెనుకబాటుకు గురవుతున్నారన్నారు. మహనీయుల మాటలు గుర్తు చేసుకుంటూ రానున్న రోజుల్లో పాలేరులో మొదలైన రాష్ట్ర వ్యాప్తంగా మొదలవుతుందన్నారు. ఇప్పటికీ విద్య,వైద్యం అందని గ్రామాలు ఇంకా ఎన్నో ఉన్నాయి అన్నారు. రానున్న రోజుల్లో పాలేరు నియోజకవర్గం లో పెద్ద ఎత్తున మాదిగల ఆత్మీయ సమావేశం నిర్వహిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సాయి ఉపేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇంజనీరింగ్ వర్క్స్ అధినేత మారపొంగు ఉపేందర్, పొన్నెకంటి యాకూబ్, ముద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ వంగూరు రవి, బూరుగడ్డ మోహన్ రావు, మెడికల్ కాలేజ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ రమేష్,బిఎస్పి జిల్లా అధ్యక్షుడు చెరుకుపల్లి నాగేశ్వరరావు,అంబేద్కర్ వాది రాయల రాంబాబు, మాజి ఎంపీపీ ముత్తయ్య, చెరుకుపల్లి భాస్కర్, బచ్చలకూరి శ్రీనివాస్, గుగ్గిల్ల అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలు



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : మత సామరస్యానికి ప్రతీక గ్యార్మి ఉత్సవాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ అన్నారు. ఆదివారం బాచుపల్లి రాజీవ్ గాంధీ నగర్ లో మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం ఆధ్వర్యంలో నిర్వహించిన "గ్యార్మీ షరీఫ్" కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సంధర్బంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గ్యార్మి ఉత్సవాలు హిందూ, ముస్లీంల ఐక్యతకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం రాజు, నాయకులు నబీ, ఖాన్ సాబ్, మక్సుద్ అలీ, సాంబ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీల అమలులో.. కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

: **జాతీయ రహదారిపై బిఆర్ఎస్ ధర్నా**

- **చింతల దామోదర్ రెడ్డి**







చౌటుప్పల్, ప్రజాస్ఫూర్తి: ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పిఎసిఎస్ చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు రైతు రుణమాఫీ, రైతు భరోసా వెంటనే ప్రతి లబ్ధిదారునికి అందజేసేలా నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ జాతీయ రహదారిపై ఆదివారం ధర్నా నిర్వహించారు. జాతీయ రహదారిపై బైఠాయించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చింతల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు రైతులను, ప్రజలను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరానికి పంటసాయం రూ.10వేలు సరిపోవని, రూ.15వేలు మంచి ఇస్తామని, వరికి మద్దతు ధర రూ.500పెంచి ఇస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని దుయ్యబట్టారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కమిటీల విచారణ పేరుతో కాలాన్ని వృధా చేస్తూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకొని రైతులకు, లబ్దిదారులందరికీ రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా నిధులు విడుదల చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, కౌన్సిలర్ తాడూరి శిరీష పరమేష్, మున్సిపల్ కార్యదర్శి గుండెబోయిన వెంకటేష్ యాదవ్, నాయకులు ఊడుగు మల్లేశం గౌడ్, బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగాదేవి రమేష్ బాబు, రమణగోని రఘు, బండి నర్సింహ్మా, బాతరాజు యాదయ్య, మునుకుంట్ల నరసింహ గౌడ్, తూర్పుంటి యాదయ్య, లింగస్వామి, రాజు, నీల శేఖర్, పిన్నింటి శ్రీధర్ రెడ్డి, కరెంటోతు భాస్కర్ నాయక్, ఆకాష్ రెడ్డి, జాని, దోర్నాల నరేష్, బండ్ల శ్రీకాంత్ యాదవ్, బూడిద ఎట్టయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఐద్వా రాష్ట్ర మహాసభలకు ముస్తాబైన కొత్తగూడెం

*** నేడు బహిరంగ సభ హాజరుకానున్న జాతీయ నేతలు**

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం : అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర నాలుగవ మహాసభ నిర్వహణకు కొత్తగూడెం పట్టణం సిద్ధమైంది. ఐద్వా జెండాలు ,తోరణాలతో కొత్తగూడెం పట్టణంలోని ప్రధాన కూడళ్ళను అలంకరణ చేశారు. మహిళా ప్రదర్శన ప్రారంభమయ్యే పాత డిపో నుండి విద్యానగర్ వరకు, బస్టాండ్ సెంటర్ నుండి ప్రతినిధుల సభ జరిగే కొత్తగూడెం క్లబ్ వరకు జెండాలు, తోరణాలు, మహిళ అమరవీరుల ఫోటోలతో అలంకరణ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది ప్రతినిధులు హాజరవుతున్న మహాసభల సందర్భంగా 21వ తేదీన భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నారు. బహిరంగ సభకు దేశవ్యాప్తంగా అనేక మహిళా ఉద్యమాలకు నాయకత్వం వహించిన మాజీ రాజ్యసభ సభ్యురాలు బృందా కారత్ , ఐద్వా జాతీయ అధ్యక్షురాలు పి.కె.శ్రీమతి, ప్రధాన కార్యదర్శి మరియం ధావలే వంటి ముఖ్య నేతలంతా కొత్తగూడెం రానున్నారు. దేశవ్యాప్తంగా ఇటీవల కాలంలో మహిళల మీద జరుగుతున్న హింస, వేధింపులు, కేంద్ర ప్రభుత్వ మనువాద భావ జాలానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలన్నింటిని మహాసభల్లో , బహిరంగ సభలో నాయకులు ప్రజలకు, ఐద్వా కార్యకర్తలకు వివరిస్తారు. మహాసభలు నిర్వహణ కోసం ఇప్పటికే ప్రజా సంఘాల నాయకుల తోటి వసతుల కమిటీ, అలంకరణ కమిటీ ,ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహణ కమిటీ, భోజనాలు నిర్వహణ కమిటీ, ప్రతినిధుల సభ ఏర్పాట్లు నిర్వహణ కమిటీ కమిటి. కీలకమైన కమిటీలు ఏర్పాటు చేసి ఐద్వా , ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు మహాసభల విజయవంతం కృషి చేస్తున్నారు.

## చిల్కానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తున్నాం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



ప్రజాస్ఫూర్తి , కాప్రా : చిల్కానగర్ డివిజన్లోని అన్ని ప్రాంతాలకు సమన్యాయం చేస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కా నగర్ డివిజన్ లోని శ్రీనగర్ కాలనీలో , ప్రశాంతనగర్ కాలనీలో సుమారు రూ. 63 లక్షల వ్యయంతో సిసి రోడ్డు పనుల శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో దశల వారిగా అభివృద్ధి పనులు చేసుకుంటూ ముందుకు సాగుతున్నామని సిసి రోడ్డు నిర్మాణంలో భాగంగా స్వీవరేజ్ లైన్ పనులను కూడా చేపడతామని తెలిపారు. అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ శ్రీనగర్ కాలనీలో , ప్రశాంత్ నగర్ కాలనీలో సీవరేజ్ పనులను కూడా వెంటనే చేపట్టి సిసి రోడ్లను పూర్తి చేసుకుంటున్నామని అన్నారు. లోతట్టు ప్రాంతమైన శ్రీనగర్ కాలనీ ఇంకా కొన్ని సిసి రోడ్లు స్ట్రాం వాటర్ డ్రైన్ , స్వీవరేజ్ లైన్లు వేయవలసిన అవసరం ఉన్నదన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరవ తో చిల్కానగర్ డివిజన్ కు నిధులు వస్తున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు,ఈ కార్యక్రమంలో శ్రీనగర్ కాలనీ అధ్యక్షులు కొండల్, ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు డాక్టర్ విజయ మోహన్ మరియు వారి కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళ నాయకురాలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కుషాయిగూడ అన్నపూర్ణ ఎస్టేట్ లో అయప్ప స్వాములకు అన్నదానం



ప్రజాస్ఫూర్తి, కాప్రా : శభరిమల అయ్యప్ప ఆలయంలో పూజలు ప్రారంభం కావడంతో కాప్రా సర్కిల్ పరిధిలోని పలు ప్రాంతాల్లో మాల వేసుకున్న అయప్ప స్వాములకు అన్నదానాలు ప్రారంభమయ్యాయి. గత 30 సంవత్సరాలుగా కుషాయిగూడ పారిశ్రామిక వాడలోని అన్నపూర్ణ ఎస్టేట్లో అయప్ప భక్త బృందం కుషాయిగూడ వారి అధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఆదివారం గురుస్వామి పి. శ్రీనివాసరావు(శేషు) తన కుమారుడు నితిన్ యాదవ్ జన్మదినం సందర్భంగా అయప్ప స్వాములకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో కలసి ప్రత్యేక పూజలు చేసి స్వాములకు అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు వాసిరెడ్డి శివప్రసాద్, రఘు, ఎస్ఆర్ శ్రీనివాస్, గంగాదర్, సాంభశివరావు, మధుకర్ రెడ్డి.వీర శేఖర్, విష్ణుమోహన్, భక్తులు ఆయ్యప్ప స్వాములు దాతలు తదితరులు పాల్గొన్నారు

# 8 నెలలుగా చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి




ప్రజాస్ఫూర్తి, ముస్తాబాద్: రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్ర గాయమై గత ఎనిమిది నెలలుగా చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన పర్ధాని అజయ్ (24) హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం పరిస్థితి విషమించి మృతి చెందాడు. అజయ్ ముస్తాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో కాంపౌండర్ గా పనిచేసేవాడు. 26.2.2024 న ఆస్పత్రిలో పనిచేసిన అనంతరం తిరిగి తన మోటార్ సైకిల్ పై ఇంటికి వెళ్తున్న క్రమంలో నామాపూర్ గ్రామ శివారులో మూలమలుపు వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న చెట్టును ఢీ కొట్టింది. దీంతో తలకు బలమైన గాయం కాగా మొదట ముస్తాబాద్, అనంతరం సిద్ధిపేట, అప్పటినుంచి ఇప్పటివరకు హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో శనివారం సాయంత్రం పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని తండ్రి నందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ముస్తాబాద్ ఎస్సై సిహెచ్ గణేష్ తెలిపారు.

# 2024 లో భారతదేశ అతిపెద్ద డిజైన్ ఎగ్జిబిషన్




హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : బీఆర్డీఎస్ డిజైన్ ఎగ్జిబిషన్ 2024 అనేది భారతదేశంలోనే అతిపెద్ద డిజైన్ ఎగ్జిబిషన్. ఇది భన్వర్ రాథోడ్ డిజైన్ స్టూడియో (బీఆర్డీఎస్) ద్వారా హైదరాబాద్ లో ది ప్లాటినం బిజినెస్ హోటల్లో నిర్వహించారు. ఏటా ఈ ప్రదర్శన భారతదేశంలోని 12 నగరాల్లో నిర్వహించబడుతుంది హైదరాబాద్, ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, పుణె, బెంగళూరు, కోల్కతా, జైపూర్, లఖ్నవూ, భోపాల్, నాసిక్, నాగూర్. ఈ ఎగ్జిబిషన్ ఆశయం ఏంటంటే డిజైన్ ఎడ్యుకేషన్ అవేర్నెస్ ఫ్యాషన్ టెక్స్టైల్ డిజైన్, ఇంటీరియర్ ఆర్కిటెక్చర్ డిజైన్, ప్రోడక్ట్ డిజైన్, ఆటోమొబైల్ డిజైన్, గ్రాఫిక్ డిజైన్, యానిమేషన్ డిజైన్, ఫోటోగ్రఫీ, ఫైన్ ఆర్ట్స్, మరెన్నో డిజైన్, ఆర్కిటెక్చర్ రంగాలలో అందుబాటులో ఉన్న బహుళ విభాగాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం. అలాగే స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల డిజైన్ కెరీర్లో విజయం సాధించడానికి ఇది చాలా ముఖ్యమైన సాధనం కాబట్టి వారి సృజనాత్మక నైపుణ్యాలను, ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని ప్రారంభ దశ నుండి అభివృద్ధి చేయడం. సృజనాత్మక ప్రతిభను ప్రదర్శించడానికి వేదిక... విద్యార్థులు వారి సృజనాత్మకతను కళాఖండాలు, 3డి మోడల్స్, దుస్తులు, కాన్వాస్ పెయింటింగ్ల రూపంలో 5000మందికి పైగా వ్యక్తుల సమక్షంలో ప్రదర్శించడానికి వేదికను అందించడం. ఎన్ఐడి, నిఫ్ట్, ఎస్ఏటీఏ, యూసీఈఈడీలలో విజయం సాధించేందుకు చిట్కాలపై బీఆర్డీఎస్ వ్యవస్థాపకుడు అండ్ అధ్యక్షుడు డాక్టర్ భన్వర్ రాథోడ్ ద్వారా గ్రాండ్ కెరీర్ సెమినార్ నిర్వహణ, దేశవ్యాప్తంగా 25కు పైగా డిజైన్ కళా శాలలు, విశ్వవిద్యాలయాల భాగస్వామ్యం ఈ కార్యక్రమం ముఖ్యాంశాలుగా ఉన్నాయి.



## ఘనంగా కర్వాచౌత్ వేడుకలు

ప్రజా స్ఫూర్తి, భద్రాద్రి కొత్తగూడెం: కర్వాచౌత్ వేడుకలను ఉత్తర భారతీయులు పరదేశీ మహిళలు ఇల్లెందు, కొత్తగూడెం, మణుగూరు పట్టణాల్లో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. భక్తి శ్రద్ధ లతో పూజలు చేసి భర్తల ఆశీర్వాదాలు తీసుకున్నారు. తమ భర్తలు అష్టారోగ్యాలతో, సుఖసంతోషా లతో ఉండాలని కాంక్షించారు. కొత్తగూడెం పట్టణ పరి ధిలోని రామవరం, సూపర్ బజార్, కూలీలైన్, రుద్రంపూర్, హనుమాన్ బస్తీ, హెడ్ ఆఫీస్ ఏరియా, బాబు క్యాంప్, విద్యానగర్ కాలనీ, పాలకేంద్రం, గౌతంపూర్, బస్టాండ్ సెంటర్, ఇల్లెందులోని 14 నంబర్ బస్తీ, 2వ నంబర్ బస్తీ, కళాసీ బస్తీ, కొత్తకాలనీ, జేకే కాలనీ తదితర ప్రాంతాల్లో భక్తిశ్రద్ధలతో ఉపవాస దీక్షలు ఆచరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న పాత్రలో నూనెను ఉంచి అందులోంచి తమ భర్తలను చూసిన తర్వాత ఉపవాసం విరమించి ప్రసాదాలు స్వీకరించారు. ఇలా చేయడం వల్ల తమ భర్త, పిల్లలు సుఖంగా ఉంటారని వారి నమ్మకం.

## అయ్యప్పను కొలవడంతో ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖ సంతోషాలు చేకూరుతాయి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : హరిహర సుతుడైన అయ్యప్పను కొలవడం ద్వారా ఆపదలు తొలగి అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు చేకూరుతాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. ఆదివారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి శ్రీనివాస్ నగర్ నందు నిర్వహించిన అయ్యప్ప స్వాముల అన్న దాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హరిహర సుతుడైన అయ్యప్పకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అయ్యప్ప మాలదారులకు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి (గురుస్వామి), శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు నాగార్జున స్వామి (లాలు స్వామి) ఆలయ కమిటీ సభ్యులు ఇంద్రకుమార్ దేవ్, ఉంగరాల స్వామి, వెంకట్ రెడ్డి, దీపక్, హరి,యువ నాయకులు ఆనంద్ రెడ్డి, మాలధారణ స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయి

*** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : అడ్వాన్స్డ్ టెక్నాలజీతో సర్జరీలు మరింత సులభతరంగా మారాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆదివారం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ నందకా అడ్వాన్స్ సర్జరీ సెంటర్" ను బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు ఎమ్మెల్సీ ప్రతిపక్ష నేత మధుసూదన చారి, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యేలు కెపి.వివేకానంద్, మల్లా రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ చికిత్స పొందుతున్న వ్యక్తి కూడా వేగంగా రికవరీ అయ్యేందుకు అడ్వాన్స్డ్ టెక్నాలజీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, జిహెచ్ఎంసీ కార్పొరేటర్లు, మున్సిపల్ వార్డ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా విభాగం నాయకురాలు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## రోడ్డు ప్రమాదాలు నివారించడంలో శిరస్త్రాణం కీలక భూమిక

*** బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మన్, కరస్పాండెంట్ వినోద్ జాదవ్**




జగద్గిరిగుట్ట, (ప్రజాస్ఫూర్తి) : రోడ్డు ప్రమాదాలు నివారించడంలో శిరస్త్రాణం(హెల్మెట్ ) కీలక భూమిక పోషిస్తుందని బ్రైట్ కాన్సెప్ట్ ఉన్నత పాఠశాల చైర్మన్,కరస్పాండెంట్ వినోద్ జాదవ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డినగర్ డివిజన్ పరిధి రంగారెడ్డినగర్ లో గల బ్రైట్ పాఠశాల క్యాంపస్ లో ఐసిఐసిఐ లంబర్ట్ సౌజన్యంతో "ట్రాక్సఎస్" సొసైటీ ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతోపాటు,వారి తల్లిదండ్రులకు సుమారు 500 శిరస్త్రానాలు సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్ తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా రంగారెడ్డినగర్ ప్రధాన రోడ్డుపై శిరస్త్రానాలు ధరించి వాహనాలు నడిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శిరస్త్రాణం ధరిస్తే ప్రమాదాలు జరగకుండా పునర్జన్మణిస్తుందన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు శిరస్త్రాణం ధరించక ఎంతోమంది విలువైన ప్రాణాలను కోల్పోతున్నారన్నారు.తమ పాఠశాలలో ఇటువంటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన సంస్థ ప్రతినిధులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. సృష్టిలో మనిషి ప్రాణం ఎంతో విలువైనదన్నారు. రోడ్డుపై ప్రయాణించేటప్పుడు వయోతారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు శివస్త్రాణాలు ధరించాలన్నారు. ఇతరులకు కూడా దీని ప్రాధాన్యత చెప్పాలని విద్యార్థులకు సూచించారు. ట్రాక్స్ 'ఎస్' సొసైటీ ఎన్జీవో సంస్థ ప్రతినిధి ఆరాధన జైన్ మాట్లాడుతూ రోడ్ల పై ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ముందు, వెనుక కూర్చున్నవారు తప్పక శిరస్త్రాణాలు ధరించాలని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గత కొన్ని సంవత్సరాలుగా (ట్రాక్స ఎస్ సొసైటీ ఎన్జీవో సంస్థ) ఆధ్వర్యంలో నగరంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు శిరస్త్రాణాలు అందజేశామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్రైట్ యూరో కిడ్స్ ఇంచార్జ్ వికాస్ జాదవ్, పాఠశాల ఇన్చార్జి ఆయేషాబేగం, ఉపాధ్యాయులు ప్రభు, అంబిక, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుంది

*** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : దైవ చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ ఎస్వి కోఆపరేటివ్ సొసైటీ నందు గల శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి చల్లని చూపు, దయతో ప్రజలంతా సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు బలరాం రెడ్డి, అడప శేషు, ఇస్మాయిల్, జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు రుద్ర అధ్యక్షులు, ఆలయ కమిటీ సభ్యులు శివ నారాయణ్, దుబాయ్ శ్రీను, శివప్రసాద్, శ్రీను, జనార్ధన్ రెడ్డి, నరేందర్, రాజు, భద్రయ్య, విశ్వేశ్వరరావు, బుజ్జి, నాయుడు, సత్య, గిరి తదితరులు పాల్గొన్నారు.






## ఐఎన్ఏసిసితో విపివివి టెక్నో కన్స్ట్రక్షన్ ఒప్పందం

హైదరాబాద్, ప్రజాస్ఫూర్తి : భారతదేశం ఇండో లాటిన్ అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తో విపివివి టెక్నో కన్స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్. ఒప్పందంపై సంతకాలు చేసాయి. దీని ప్రకారం 2047 నాటికి విక్షిత్ భారత్ గా మారాలనే లక్ష్యంగా 10 బిలియన్ల అమెరికన్ డాలర్లు ఎత్తున పెట్టుబడులు పెట్టనుంది. పెద్ద కారిడార్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్, సెమీకండక్టర్ మిషన్, నేషనల్ లాజిస్టిక్స్ పాలసీ, ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్స్ స్కీమ్, మేక్ ఇన్ ఇండియా , మేడ్ ఫ్రమ్ ఇండియా , అనేక ఇతర కార్యక్రమాలు రక్షణ, అవస్థాపన అభివృద్ధి వైపు దృష్టి సారించాయి.హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖకు చెందిన మిస్టర్ టోఖాన్ సాహు, భారత్లో లోని సీషెల్స్ హైకమిషనర్ లలాటియానా అకౌచె, డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో హైకమిషనర్ జకారియా ట్రౌర్తో సహా ప్రపంచ ప్రముఖులతో కలిసి ఒప్పందంపై సంతకాలు చేశారు. మొదటి కౌన్సెలర్, గినియా ఎంబసీ, సెకౌ కాండే, ఎకనామిక్ కౌన్సెలర్, గినియా ఎంబసీ మరియు హెచ్.ఇ. జువాన్ అంగులో, రిపబ్లిక్ ఆఫ్ చిలీ రాయబారి ఈ మైలురాయి భాగస్వామ్యం అంత ర్జాతీయ ప్రాముఖ్యతను వివరించారు.

## మద్దూరి శంకర్ కి గురుపురస్కారం



జిన్నారం, ప్రజాస్ఫూర్తి 21: మహాశాస్తా సేవా సమాజం ట్రస్టు నుండి గురు పురస్కారం ను అందుకున్నారు గడ్డపోతారం కి చెందిన మద్దూరి శంకర్. హైదరాబాద్ లోని ఉప్పల్ లో జరిగిన కార్యక్రమంలో ఎంపిక చేసిన గురుస్వాములను సన్మానం చేసి పురస్కారాన్ని అందజేశారు.శ్రీ కేశవులు గురుస్వామి,గాంధర్వుడు నార్సింగ్ నరసింగరావు గురుస్వామి చేతుల మీదుగ గురు పురస్కారం అందుకోవడం సంతోషంగా ఉందని శంకర్ గురుస్వామి అన్నారు. కార్యక్రమంలో ఉప్పల్ అయ్యప్ప ఆలయ తాంత్రి రాజు గురుస్వామి పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి

**కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్**

కుత్బుల్లాపూర్, (ప్రజాస్ఫూర్తి) : క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్ సూరారం నందు ఆదివారం నూతనంగా ఏర్పాటు చేసిన "గేమ్ టైం" బాక్స్ క్రికెట్ ను ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరు క్రీడలలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు వారాల వినోద్, రాజ్ కుమార్, మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు.



# మీ పిల్లల ఆరోగ్యం మీ చేతుల్లోనే

మీ పిల్లలు గంటల తరబడి టీవీ చూస్తున్నారా? స్మార్ట్ ఫోన్లు, కంప్యూటర్ స్క్రీన్లకు అతుక్కుపోయి ఎక్కువ సమయం గేమ్స్ ఆడుతున్నారా? తస్మాత్ జాగ్రత్త. ఏడాది పిల్లల నుంచి ఐదేళ్ల చిన్నారుల విషయంలో నిర్లక్ష్యం పనికి రాదు. అన్నం తినకుండా మారం చేస్తున్నారని వారిని బుజ్జగించేందుకు టీవీ, స్మార్ట్ ఫోన స్క్రీన్లపై వీడియోలు చూపించడం కామన్ అయిపోయింది. ఇంట్లో పిల్లలకు.. ఫోన్ స్క్రీన్ ను చూపిస్తే తప్ప తినే పరిస్థితి లేదు. లేదంటే ఏడుస్తారని, తప్పని పరిస్థితుల్లో ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలను ఏదోలా బుజ్జగించేందుకు ఈ విధంగా చేస్తున్నారు.



**అసలు సమస్య ఇక్కడే :**

నిజానికి ఇలా చేస్తూ పోతే పిల్లల ఆరోగ్యానికి ఎంత ముప్పు వాటిల్లుతుందో తల్లిదండ్రులు గ్రహించలేక పోతున్నారు. భవిష్యత్తులో మరిన్ని ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. టీవీ, మొబైల్, కంప్యూటర్ స్క్రీన్లను గంటల తరబడి చూస్తే.. అది పిల్లల ఆరోగ్యంపై ఎంతో ప్రభావం చూపిస్తుంది అనేదానిపై యూనైటెడ్ నేషన్స్ ఏజెన్సీ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసింది. ఐదేళ్ల లోపు పిల్లలను రోజులో గంట కంటే ఎక్కువగా టీవీని చూడనియ్యొద్దు. వీడియోలు, కంప్యూటర్ గేమ్స్ కు దూరంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించింది. ఏడాది కంటే తక్కువ వయస్సు శిశువులను ఎలక్ట్రానిక్ స్క్రీన్లను ఎట్టి పరిస్థితుల్లో దగ్గరగా ఉంచకూడదు. వీటి వల్ల రేడియేషన్ ప్రభావం శిశువులపై తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తోంది. ఐదేళ్ల లోపు పిల్లలను ఫిజికల్ గా యాక్టివ్ గా ఉండేలా వారితో ఆటలు ఆడించాలి.

**అధిక బరువుతో అనారోగ్యం :**

పిల్లలకు ఎలక్ట్రానిక్ స్క్రీన్లకు అలవాటు చేస్తూ పోతే అతిగా బరువు పెరిగిపోవడం, స్థూలకాయత్వం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్థూలకాయంతో బాధపడే వారి సంఖ్య భారీగా పెరిగిపోయినట్టు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. అధిక బరువు ఉన్నవారిలో ఎక్కువగా అకాల మరణాల నుంచి గుండెజబ్బులు, డయాబెటీస్, హైపర్ టెన్షన్, కొన్ని రకాల క్యాన్సర్లు పుట్టుకొచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ హెచ్చరిస్తోంది. అకాల మరణాలను అడ్డుకోవాలంటే.. చిన్నప్పటి నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ముగ్గురిలో ఒకరు స్థూలకాయులే :**

ఇప్పటి రోజుల్లో ముగ్గురిలో ఒకరు అధిక బరువు లేదా స్థూలకాయంతో బాధపడుతున్నారని, నలుగురిలో ఒకరు వ్యాయామం తగినంత చేయడం లేదని ఆమె చెప్పారు. ఐదేళ్ల లోపు వయస్సు ఉన్న చిన్నారుల్లో ప్రపంచవ్యాప్తంగా 4 కోట్ల మంది చిన్నారులు అధిక బరువు సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. వీరిలో 50 శాతం మంది చిన్నారులు ఆఫ్రికాకు చెందినవారు ఉండగా.. మిగతా వారంతా ఆగ్నేయ ఆసియా ప్రాంతలోవారే ఎక్కువగా ఉన్నట్టు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా అధిక బరువు కలిగిన పిల్లలు 5.9 శాతంగా ఉన్నట్టు బుల్ వెల్లడించారు.

**కనీసం 3 గంటలు వ్యాయామం :**

పిల్లలకు సమయానికి కంటి నిండా నిద్రపోయేలా వాతావారణాన్ని కల్పించాలి. జీవితాంతం అదే అలవాట్లను అలవరుచుకునేలా చూడాలి. తద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే స్థూలకాయం, ఇతర వ్యాధుల నుంచి బయటపడవచ్చు. గంటల కొద్ది ఎలక్ట్రానిక్ డివైజ్ స్క్రీన్లను చూడటం వల్ల చిన్నారులపై ఎంత ప్రభావం చూపిస్తుందో నిపుణులు కొన్ని సూచనలు చేశారు. ఏడాది నుంచి నాలుగేళ్ల వయస్సు ఉన్న పిల్లలు రోజులో కనీసం మూడు గంటల పాటు వివిధ ఫిజికల్ యాక్టివిటీస్ చేయించాలని సూచించారు. ఏడాదిలోపు శిశువులతో నేలపై ఆడే ఆటలు ఆడించాలి.




**ఈ జాగ్రత్తలు తప్పనిసరి :**

- రోజు క్రమం తప్పకుండా వ్యాయామం చేయించాలి
- తక్కువ దూరం ప్రయాణాలకు నడక ఉత్తమం
- సైక్లింగ్ అలవాటు చేయాలి
- టీవీ, కంప్యూటర్ గేమ్స్ కు తక్కువ టైం ఇవ్వాలి
- అవసరమైతే తప్ప మొబైల్ ఇవ్వకండి
- ఇంటి పనుల్లో భాగస్వామ్యం కల్పించాలి

# ఇవి లివర్‌కు ఆల్కహాల్ కంటే డేంజర్!

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కోసం మనం ఎన్నో జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా మంచి ఆహారం తీసుకోవడం, వ్యాయామం చేయడం ఎంత ముఖ్యమో మన ఆరోగ్యానికి మంచిది కాని ఆహారాన్ని తినకుండా దూరం పెట్టడం కూడా అంతే ముఖ్యం. అంటే మన ఆహార అలవాట్లపైనే మన ఆరోగ్యం ఆధార పడి ఉంటుంది. మన ఆరోగ్యాన్ని పాడు చేసే అలవాట్లలో ఆల్కహాల్ తీసుకోవడం ఒకటి. అయితే మద్యం సేవించడం మాత్రమే కాదు అంతకంటే డేంజరస్ ఆహార అలవాట్లు కూడా ఉన్నాయి. మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టే ఆహారాలను తీసుకుంటే మన లివర్ త్వరగా పాడైపోతుంది. ఇంతకీ ఆల్కహాల్ కన్నా ప్రమాదకరమైన ఆ ఆహారాలు ఏమిటి అనేది తెలుసుకుందాం.



**తెలియకుండానే తినేస్తున్నాం..**

ఆల్కహాల్ ఎక్కువగా తీసుకుంటే కాలేయం దెబ్బతింటుంది అనే విషయం ప్రతి ఒక్కరికి తెలుసు. అయితే ఆల్కహాల్ తీసుకున్న దానికంటే కూడా కాలేయానికి చేటు చేసే ఆహారాలు చాలా ఉన్నాయి. మనకు తెలియకుండానే ఆ ఆహారాలను మనం తింటూ ఉంటాం. ఇక అటువంటి ఆహారాల్లో ఫ్రెంచ్ ఫ్రైస్ ఒకటి. బంగాళదుంపలను పొడవుగా కట్ చేసి వాటిని మరిగించిన నూనెలో ఫ్రై చేసే ఫ్రెంచ్ ఫ్రైస్ తో ఆరోగ్యానికి చాలా అనర్థం జరుగుతుంది.

**ఎలా పడితే అలా వద్దు..**

మనలో చాలా మంది మాంసాన్ని తింటారు. కానీ దాన్ని మామూలు కూరలో వండుకుంటే పర్వాలేదు. కానీ ఫ్రైడ్ చికెన్ లాంటి ప్రయోగాలు చేసి తింటే మన ఆరోగ్యం పాడైపోతుంది. ముఖ్యంగా దీని ప్రభావం లివర్ పైనే పడుతుంది. ఫ్రైడ్ చికెన్ కూడా విపరీతమైన నూనెలోనే వేయిస్తారు. అతిగా నూనెలో ఫ్రై చేయడం వల్ల ఇది కాలేయం పైన తీవ్రమైన ప్రభావాన్ని చూపిస్తుంది. ఇక మన ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేవాటిలో రెడ్ మీట్, ప్రాసెస్ చేసిన మాంసం కూడా ముఖ్య పాత్ర పోషిస్తాయి.

**అధిక కొవ్వుతో ఎఫెక్ట్...**

రెడ్ మీట్ , ప్రాసెస్ చేసిన మాంసాన్ని ఎక్కువగా తినడం వల్ల కూడా అందులో అధిక మొత్తంలో ఉండే కొవ్వు కాలేయాన్ని దెబ్బతీస్తుంది. ఇది మాత్రమే కాదు ఫాస్ట్ ఫుడ్ లోను, నిల్వ చేసిన సూప్ లు, ప్రాసెస్ చేసిన మాంసం వంటి వాటిలోనూ సోడియం ఎక్కువగా ఉంటుంది. వీటి వల్ల కాలేయానికి ముప్పు వాటిల్లుతుంది.

**మితంగా తీసుకోవడమే ఉత్తమం...**

మనలో చాలా మంది స్వీట్లు ఎడాపెడా తినేస్తుంటారు. ఇక కూల్ డ్రింక్స్ అంటే అందరికీ ఇష్టమే. వీటి వల్ల ఫ్యాటీ లివర్ వచ్చే ప్రమాదం ఉంటుంది. ప్యాక్ చేసిన స్నాక్స్, ప్రాసెస్ చేసిన ఆహారం ఏదైనా సరే కాలేయానికి హాని చేస్తుందనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలి. వాటిని తినకుండా ఉండడానికే చూడాలి. ఒక వేళ తిన్నా ఎంత మితంగా తీసుకుంటే అంత మంచిది. ఈ ఆహారాలన్నీ మన లివర్ కు ఆల్కహాల్ కంటే డేంజర్.. వీటిని ఎక్కువగా తిని అనవసరమైన అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకోవద్దని నిపుణులు సూచిస్తున్నారు.

# ఇలా చేసి ఒత్తిడికి చెక్ పెట్టేయండి

ఈ కాలంలో స్కూల్ పిల్లల నుంచి పెద్ద వాళ్ల వరకు ప్రతి ఒక్కరికి ఒత్తిడి కామన్ అయిపోయింది. చదువులు, ఉద్యోగాలు, కుటుంబ సమస్యలు, ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత సమస్యలు ఇలా పలు కారణాలతో తమలో తామే కుమిలిపోతున్నారు. కొంత మంది ఇంటి బడ్జెట్, పనులు, పిల్లలు, బంధువుల కారణంగానూ తీవ్ర ఒత్తిడికి గురవుతుంటారు. సామాన్యుల దగ్గరి నుంచి విద్యార్థులు, మేధావులు, అధికారులు, కార్పొరేట్ దిగ్గజాల వరకూ అంతా మానసిక ఒత్తిడితో బాధపడుతున్నారు. దీంతో ఆందోళన, కుంగుబాటు, గుండెజబ్బులు, స్ట్రోక్ వంటి మానసిక, శారీరక సమస్యలెన్నో చుట్టుముడుతున్నాయి. మనిషిని మానసికంగా కృంగదీసే ఈ ఒత్తిడిని తగ్గించుకొని, సంతోషంగా ఎలా ఉండాలో ప్రతి ఒక్కరూ తెలుసుకోండి.

**తరచూ వ్యాయామం..**

ఒత్తిడి స్థాయిలను తగ్గించే ఉత్తమ మార్గాల్లో వ్యాయామం ఒకటని నిపుణులు చెబుతున్నారు. రోజూ క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తే.. ఎండార్ఫిన్‌లను విడుదల చేస్తుంది, ఈ హార్మోన్ మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది, ఒత్తిడిని తగ్గిస్తుంది. వ్యాయామం ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. రోజూ వ్యాయామం చేస్తే.. శరీరం, మనస్సు విశ్రాంతి స్థితికి వెళ్తాయి.

**ప్రశాంతమైన నిద్ర..**

ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచుకోవడానికి.. ప్రశాంతమైన నిద్ర చాలా అవసరం. నిద్ర సరిగ్గా లేకపోతే.. మనకు చిరాకు, అలసట, ఆందోళనగా అనిపిస్తుంది. నిద్ర లేకపోవడం వల్ల కార్టిసాల్ స్థాయిలు కూడా పెరుగుతాయి. ఇది ఒత్తిడిని పెంచుతుంది. నిద్ర లేమికి దారి తీస్తుంది. నిద్ర చాలా ముఖ్యం, అందులోనూ రాత్రి నిద్ర మరింత ముఖ్యం. ప్రతి రోజు తప్పకుండా రాత్రి పూట కనీసం ఎనిమిది గంటలు నిద్రపోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**శ్వాస వ్యాయామాలతో మేలు..**

ఒత్తిడిగా ఫీల్ అయినప్పుడు శ్వాస వ్యాయామాలు ఎంతో మేలు చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. డైలీ శ్వాస వ్యాయామాలు ప్రాక్సిస్ చేస్తే ప్రశాంతంగా ఉండవచ్చుట. మీ శ్వాసపై దృష్టి పెడుతూ.. డీప్ బ్రీత్ ఎక్స్‌ర్‌సైజ్‌లు ప్రాక్టీస్ చేస్తే.. మీ మనస్సుకు విశ్రాంతి లభిస్తుంది. ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. రోజుకు కనీసం పది నిమిషాలు డీప్ బ్రీత్ ఎక్స్‌ర్‌సైజ్‌లు ప్రాక్టిస్ చేస్తే.. ఒత్తిడి తగ్గుతుంది.

**పోషకాహారమూ ముఖ్యమే...**

మన శరీరం సక్రమంగా పని చేయడానికి సమతుల్య, పోషకాహారం చాలా ముఖ్యం. ఒత్తిడిని కంట్రోల్‌లో ఉంచడానికి.. పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుంది. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రోటీన్ వంటి వివిధ రకాల సంపూర్ణ ఆహారాలను తీసుకుంటే మంచిది. ప్రాసెస్ చేసిన ఫుడ్స్, చక్కెర, కూల్ డ్రింక్స్ వంటి ఆహారాలకు దూరంగా ఉండాలి.

**ఇష్టమైనవారితో మాట్లాడండి..**

ఒత్తిడిని తగ్గించడానికి.. పక్క వాళ్ల సహకారం కూడా ఎంతో బాగా పని చేస్తుంది. భావోద్వేగ మద్దతును అందించడానికి, ఒంటరితనం దూరం చేయడానికి.. స్నేహితులు, ఇష్టమైన వారితో ఎక్కువ సమయం గడపండి. మన మనసులో ఉన్న ప్రతి విషయం ఇష్టమైన వారితో చెప్పుకుంటే కాస్త భారం దిగిపోతుంది. అంతే కాకుండా అవతల వ్యక్తి మాటలు మనకు ఒత్తిడిని తగ్గిస్తాయి.



## ఐపీఓల సందడి.. 3 లిస్టింగ్‌లు, 9 సబ్‌స్క్రిప్షన్లు..

అందరి చూపూ హ్యుందాయ్ పైనే!




**న్యూఢిల్లీ:** ఐపీఓల సందడి వచ్చే వారం కూడా కొనసాగనుంది. అటు మెయిన్‌బోర్డ్ నుంచి ఇటు ఎస్ఎంఈ విభాగంలోనూ ఐపీఓలు రానున్నాయి. రూ.10,985 కోట్లను సమీకరించేందుకు తొమ్మిది కంపెనీలు ఐపీఓకు వస్తున్నాయి. హ్యుందాయ్ ఐపీఓతో సహా మూడు కంపెనీలు మార్కెట్లో లిస్ట్ కానున్నాయి.

సోలార్ ప్యానెల్ తయారీ కంపెనీ వారీ ఎనర్జీస్ మార్కెట్ నుంచి రూ.4,321 కోట్లు సమీకరించేందుకు పబ్లిక్ ఇష్యూకు రానుంది. అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై 23న ముగుస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్లకు అక్టోబర్ 18నే బిడ్డింగ్ విండో తెరుచుకోనుంది. ఐపీఓ ధరల శ్రేణిని రూ.1427-రూ.1503గా కంపెనీ నిర్ణయించింది. 9 షేర్లను ఒక లాట్‌గా నిర్ణయించారు. ఐపీఓలో భాగంగా రూ.3,600 కోట్ల విలువైన తాజా షేర్లను జారీ చేస్తున్నారు. రూ.721.44 కోట్ల విలువైన మరో 48 లక్షల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా విక్రయించనున్నారు.

**దీపక్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్:** మెయిన్ బోర్డ్ నుంచి రానున్న మరో ఐపీఓ దీపక్ బిల్డర్స్ అండ్ ఇంజినీర్. రూ.260 కోట్లు సమీకరించనుంది. అక్టోబర్ 21న సబ్‌స్క్రిప్షన్ ప్రారంభమై 23న ముగుస్తుంది. ధరల శ్రేణిని రూ.192- రూ.203గా కంపెనీ నిర్ణయించింది. ఐపీఓలో రూ.217.21 కోట్ల విలువైన తాజాగా షేర్లను, రూ.42.83 కోట్ల విలువైన షేర్లను ఆఫర్ ఫర్ సేల్ ద్వారా జారీ చేయనున్నారు.

**గోదావరీ బయో ఫైనరీస్:** ఇథనాల్ రసాయనాల తయారీ సంస్థ గోదావరీ బయో ఫైనరీస్ రూ.555 కోట్ల ఐపీఓ అక్టోబర్ 23న ప్రారంభం కానుంది. ధరల శ్రేణి రూ.334-352గా కంపెనీ నిర్ణయించింది. అక్టోబర్ 25న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది.

**ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రా:** ప్రముఖ వ్యాపార సంస్థ షాపూర్జీ పల్లోంజీ గ్రూప్‌నకు చెందిన నిర్మాణ, ఇంజినీరింగ్ కంపెనీ ఆఫ్కాన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఐపీఓ అక్టోబర్ 25న ప్రారంభమై 29న బిడ్డింగ్ ముగియనుంది. రూ.5,430 కోట్లను సమీకరించాలనే లక్ష్యంతో రానుంది. ధరల శ్రేణి ఇంకా ప్రకటించలేదు.

### లిస్టింగ్‌లు ఇవీ..

గత వారం సబ్‌స్క్రిప్షన్ పూర్తి చేసుకున్న హ్యుందాయ్ ఐపీఓ లిస్టింగ్‌పైనే అందరి దృష్టి ఉంది. వీటి షేర్లు అక్టోబర్ 22న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కానున్నాయి. ఇక ఎస్ఎంఈ సెగ్మెంట్‌లో లక్ష్య పవర్‌టెక్ అక్టోబర్ 23న, ఫ్రెషరా ఆగ్రో ఎక్స్‌పోర్ట్ అక్టోబర్ 24న లిస్ట్ కానున్నాయి.

## భారత్‌లోకి ఈఎల్ అండ్ ఎన్ లండన్ అడుగు

రిలయన్స్ బ్రాండ్స్‌తో కలిసి తొలి స్టోర్ ప్రారంభం




**న్యూఢిల్లీ:** అంతర్జాతీయంగా పేరొందిన లైఫ్‌స్టైల్ అండ్ కేఫ్ బ్రాండ్ ఈఎల్ అండ్ ఎన్ లండన్ మన దేశంలోకి అడుగుపెట్టింది.

రిలయన్స్ బ్రాండ్స్ లిమిటెడ్ (ఆర్‌బీఎల్)తో కలిసి తొలి విక్రయ కేంద్రాన్ని ముంబయిలోని జియో వరల్డ్ ప్లాజాలో ప్రారంభించింది. 'కుటుంబాలకు అందులోనూ మరీ ముఖ్యంగా కాఫీ ప్రేమికులకు సరైన గమ్యస్థానంగా మా స్టోర్లు ఉంటాయి. అందమైన సెట్టింగ్‌తో మరచిపోలేని డైనింగ్ అనుభూతిని అందించగలం. ముంబయి కేఫ్‌లో ఈఎల్ అండ్ ఎన్ సిగ్నేచర్ మెనూ ఉంటుంది.

ఇందులో అంతర్జాతీయ రుచులకు తోడు ప్రత్యేకమైన స్థానిక రుచులను కూడా అందిస్తామ'ని ఈఎల్ అండ్ ఎన్ లండన్ వ్యవస్థాపకులు అలెగ్జాండర్ మిల్లర్ తెలిపారు. 'ఎఫ్ అండ్ బీ (ఆహారం, పానీయాలు) పోర్ట్‌ఫోలియోలో రిలయన్స్ బ్రాండ్స్ మాతృ సంస్థ రిలయన్స్ రిటైల్ బలోపేతం అవుతోంది. ఇటాలియన్ ఫైన్ డైనింగ్ కాన్సెప్ట్ అయిన అర్మానీ కేఫ్‌ను కూడా ముంబయి జియో వరల్డ్ ప్లాజాలో పరిచయం చేస్తున్నాం. అలాగే యూకేకు చెందిన ఆహార, ఆర్గానిక్ కాఫీ చైన్ ప్రెట్ ఎ మ్యాంగర్ 18 స్టోర్లను రిలయన్స్ రిటైల్ నిర్వహిస్తోంద'ని రిలయన్స్ బ్రాండ్స్ ప్రతినిధి వెల్లడించారు.

## దిగిరానున్న నోట్‌బుక్స్, సైకిల్స్, వాటర్ బాటిల్ ధరలు..!

జీఎస్టీ కౌన్సిల్‌కు మంత్రుల బృందం కీలక సూచనలు..



**న్యూఢిల్లీ:** కేంద్రం త్వరలో కీలక నిర్ణయం తీసుకోనున్నది. ఈ నిర్ణయంతో రాబోయే రోజుల్లో బాటిల్ వాటర్, సైకిల్స్, నోట్‌బుక్స్ రేట్లు తగ్గే అవకాశం ఉన్నది. ఆయా వస్తులపై జీఎస్టీ రేటును తగ్గించాలని కేంద్ర ప్రభుత్వ మంత్రుల బృందం సిఫారసు చేసింది. అదే సమయంలో సౌంధర్య సాధనాలు, లగ్జరీ వాచ్‌లు, బూట్ల ధరలపై జీఎస్టీని పెంచాలని విజ్ఞప్తి చేసింది. జీఓఎం సమావేశానికి హాజరైన సభ్యులు జీఎస్టీ కౌన్సిల్‌కు ఈ సూచనలు చేశారు. వచ్చే నెలలో జరిగే సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నేతృత్వంలోని జీఎస్టీ కౌన్సిల్ దీనిపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నది. 20 లీటర్లు అంతకంటే ఎక్కువగా ఉండే బాటిల్ వాటర్‌పై జీఎస్టీని 18శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని మంత్రుల బృందం కోరింది. అలాగే, రూ.10వేలలోపు ఉన్న సైకిల్స్‌పై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించాలని సిఫారు చేసింది.

అలాగే, ప్రాక్టీస్ నోట్‌బుక్కులపై జీఎస్టీని 5శాతానికి తగ్గించాలని సూచించగా.. ఈ ప్రతిపాదనకు జీఎస్టీ కౌన్సిల్ ఆమోదం తెలిపితే.. ధరలు తగ్గే అవకాశం ఉన్నది. ఇక రూ.15వేలు, అంతకన్నా ఎక్కువ ఖరీదు చేసే బూట్లు, రూ.25వేలకు మించి ఉండే లగ్జరీ వాచ్‌లపై జీఎస్టీ రేటును 18శాతం నుంచి 28శాతానికి పెంచాలని మంత్రుల బృందం సూచించింది. అలాగే, కాస్మోటిక్, హెయిర్ డ్రైయర్స్, హెయిర్ కలర్స్‌పై సైతం జీఎస్టీని పెంచాలని సూచించింది. అయితే, ప్రతి వర్గానికి చెందిన వారికి ఉపశమనం కలిగించేందుకు మంత్రుల బృందం చొరవ తీసుకుంటుందని గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌లో భాగమైన బిహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్లపై సైతం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. సిఫారసులపై జీఎస్టీ కౌన్సిల్ తుది నిర్ణయం తీసుకుంటుందన్నారు. జీఎస్టీ కౌన్సిల్‌కు నివేదిక సమర్పించే ముందు ప్యానెల్ మరోసారి సమావేశమవుతుందన్నారు.




# చిన్నస్వామిలో చిత్తుగా ఓడిన టీమిండియా

**బెంగళూరు:** సొంతగడ్డపై ఎదురులేని టీమిండియాకు దిమ్మదిరిగే షాకిచ్చింది న్యూజిలాండ్. చిన్నస్వామి స్టేడియంలో ఆల్‌రౌండ్ షోతో భారత్‌ను 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్.. అనంతరం 107 పరుగుల లక్ష్యాన్ని ఆడుతూ పాడుతూ ఛేదించింది. దాంతో, బంగ్లాదేశ్‌పై టెస్టు సిరీస్ వైట్‌వాష్ చేసిన రోహిత్ సేనకు గర్వభంగం అయింది. అంతేకాదు సూపర్ విక్టరీ కొట్టిన న్యూజిలాండ్ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో నాలుగో స్థానానికి దూసుకొచ్చింది. మరోవైపు ఊహించని విధంగా






ఓటమి పాలైన టీమిండియా మాత్ర అగ్రస్థానం కాపాడుకుంది.

ఇప్పటికే రెండు పర్యాయాలు ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ ఫైనల్ ఆడిన భారత్.. మూడోసారి కూడా రేసులో ఉంది. బంగ్లాను 2-0తో వైట్‌వాష్ చేసి ఫైనల్ అవకాశాల్ని మరింత మెరుగుపరుచుకుంది. అయితే.. న్యూజిలాండ్ ఇచ్చిన షాక్‌తో టీమిండియా ర్యాంకుకు ఎసరు వచ్చేలా ఉంది. అయితే.. బెంగళూరులో ఓడినా సరే బేఫికర్ అన్నట్టు టాప్‌లోనే ఉంది. కానీ, తర్వాతి రెండు టెస్టుల్లో రోహిత్ శర్మ బృందం భారీ తేడాతో గెలిస్తే తప్ప డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలు మెరుగువపడవు.

### ఆక్సిజన్‌లా కొత్త ఊపిరి

ఇక శ్రీలంక చేతిలో 2-0తో టెస్టు సిరీస్ కోల్పోయిన న్యూజిలాండ్‌కు తొలి టెస్టు విజయం కలిసొచ్చింది. డబ్ల్యూటీసీ ర్యాంకింగ్స్‌లో దిగజారిన కివీస్‌కు ఈ గెలుపు ఆక్సిజన్‌లా కొత్త ఊపిరి పోసింది. 8 వికెట్ల తేడాతో విజయం సాధించడం ద్వారా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ పట్టికలో న్యూజిలాండ్ రెండు స్థానాలు పైకి ఎగబాకింది. ఇంగ్లండ్, దక్షిణాఫ్రికాలను దాటేసి నాలుగో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ పట్టికలో భారత్ నంబర్ 1లో ఉండగా.. ఆస్ట్రేలియా, శ్రీలంకలు వరుసగా 2, 3 స్థానాల్లో ఉన్నాయి.

## ఆస్ట్రేలియా పర్యటనకు సర్ఫరాజ్‌ను తీసుకెళ్లాలి



సంజయ్ మంజ్రేకర్

**న్యూఢిల్లీ:** భారత్-న్యూజిలాండ్ మధ్య జరిగిన తొలి టెస్టులో యువ బ్యాటర్ సర్ఫరాజ్ 150 పరుగులు చేశాడు. టీమ్‌ఇండియా ఓటమిపాలైనప్పటికీ అతడి ఇన్నింగ్స్ మాత్రం అద్భుతం.

భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన భారత్ ఆధిక్యం సాధించడంలో సర్ఫరాజ్ కీలక పాత్ర పోషించాడు. శుభ్‌మన్ గిల్ మెడ నొప్పితో దూరమవడంతో ఆడే అవకాశాన్ని దక్కించుకున్న సర్ఫరాజ్.. తొలి ఇన్నింగ్స్‌లో డకౌట్ అయినా.. రెండో ఇన్నింగ్స్‌లో సూపర్ సెంచరీతో ఆకట్టుకున్నాడు. సర్ఫరాజ్ ప్రదర్శనపై భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ప్రశంసలు కురిపించాడు. తీవ్ర ఒత్తిడిలోనూ కివీస్ పేసర్లను ఎదుర్కొని పరుగులు చేయడం అంత సులువు కాదని వెల్లడించాడు. వచ్చే నెలలో జరగనున్న బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి ఇతడిని ఎంపిక చేసే అవకాశం ఉందని అభిప్రాయ పడ్డాడు.


'కివీస్ పేసర్లపై సర్ఫరాజ్ ఆడిన విధానం చూస్తే నాకు చాలా ముచ్చటేసింది. ఇంతకు ముందు కూడా అతడు ఇంగ్లండ్ పేసర్లపై ఇలాంటి ఇన్నింగ్స్‌లే ఆడాడు. అయితే సీమ్ ఎక్కువ ఉండని ఆస్ట్రేలియా ఫ్లాట్ పిచ్‌పై అతడు ఎలా ఆడతాడనేది ఆసక్తికరం. ఆస్ట్రేలియా పేసర్లు పాట్ కమిన్స్, హేజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్ వంటి వారిని ఎదుర్కొనే సామర్థ్యం సర్ఫరాజ్‌కి ఉంది. అతడు ఆడే షాట్లతో బౌలర్లపై ఒత్తిడి తీసుకొస్తాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న సర్ఫరాజ్ ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లాలి. తుది జట్టులో ఉంటే బాగుంటుంది. విదేశీ పిచ్‌పై.. ఆ బౌలర్లని ఎలా ఎదుర్కొంటాడో చూడాలనుంది' అని సంజయ్ మంజ్రేకర్ అభిప్రాయం వ్యక్తం చేశాడు.

## రెండో టెస్టుకు కీలక మార్పులు..

స్క్వాడ్‌లో స్పిన్ ఆల్‌రౌండర్

**బెంగళూరు:** తొలి టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో అసమాన పోరాటం కనబరిచిన భారత జట్టు ఓటమి తప్పించుకోలేకపోయింది. ఐదో రోజు భారత బౌలర్లు రెండే రెండు వికెట్లు తీయగా న్యూజిలాండ్ 8 వికెట్లతో చిరస్మరణీయ విజయం సాధించింది. ఇక సిరీస్ సమం చేయాలంటే పుణేలో రోహిత్ సేన చెలరేగాల్సిందే. అందుకని రెండో మ్యాచ్ కోసం స్క్వాడ్‌లో టీమిండియా ఓ మార్పు చేసింది. చిన్నస్వామి స్టేడియంలో భారత జట్టు న్యూజిలాండ్ చేతిలో చిత్తుగా ఓడడంతో సెలెక్టర్లు కండ్లు తెరిచారు. స్క్వాడ్‌లో మార్పుకు తెరతీస్తూ స్పిన్ ఆల్‌రౌండర్ వాషింగ్టన్ సుందర్‌ను ఎంపిక చేశారు. రంజీ ట్రోఫీలో తమిళనాడుకు ఆడుతున్న సుందర్ త్వరలోనే జట్టుతో కలుస్తాడని బీసీసీఐ ఆదివారం సాయంత్రం వెల్లడించింది. చివరి రెండు టెస్టులకు భారత్ 16 మంది బృందంతో కొనసాగనుందని బోర్డు స్పష్టం చేసింది.

**భారత స్క్వాడ్:** రోహిత్ శర్మ(కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్(వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్(వికెట్ కీపర్), అశ్విన్, జడేజా, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, వాషింగ్టన్ సుందర్, సిరాజ్, బుమ్రా(వైస్ కెప్టెన్) ఆకాశ్ దీప్.



### ఆ ఇద్దరి విధ్వంసంతో..

బెంగళూరు టెస్టులో టాస్ గెలిచి 46 పరుగులకే ఆలౌట్ అయిన టీమిండియా.. రెండో ఇన్నింగ్స్‌లో 462 పరుగులతో రాణించింది. కివీస్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని సర్ఫరాజ్ ఖాన్(150), రిషభ్ పంత్(99)లు విధ్వంసక ఇన్నింగ్స్ ఆడారు. అంతకుముందు మూడో రోజు కెప్టెన్ రోహిత్ శర్మ(52), విరాట్ కోహ్లీ(70)లు తమ తడాఖా చూపించారు.

అయితే.. నాలుగో రోజు ఆఖరి సెషన్‌లో కొత్త బంతితో విలియం ఓరూర్కీ మాయ చేశాడు. వరుసగా పంత్, రాహుల్, జడేజాలను ఔట్ చేసి భారత్‌ను దెబ్బకొట్టాడు. అనంతరం మ్యాట్ హెన్రీ చెలరేగడంతో టీమిండియా రెండో ఇన్నింగ్స్ 462 వద్ద ముగిసింది. 107 పరుగుల లక్ష్యాన్ని కివీస్ 2 వికెట్లు కోల్పోయి ఛేదించి సిరీస్‌లో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య అక్టబోర్ 24వ తేదీన రెండో టెస్టు పుణేలో జరుగనుంది.

## ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025.. టీమ్‌ఇండియా రాదని పాక్ ఫిక్సయిందా?

**న్యూఢిల్లీ:** వచ్చే ఏడాది పాకిస్థాన్ వేదికగా జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా ఆడుతుందా?లేదా?అనే దానిపై ఇంకా క్లారిటీ రాలేదు.

ఎనిమిది దేశాలు పాల్గొనే ఈ మెగా టోర్నీ ఫిబ్రవరి 19 నుంచి మార్చి 9వ తేదీ వరకు జరగనున్న విషయం తెలిసిందే. టోర్నీ ప్రతిపాదిత షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఐసీసీకి అందించింది. భద్రతా, రవాణాపరమైన కారణాల దృష్ట్యా భారత జట్టును లాహోర్‌లోని గడాఫీ స్టేడియంలో ఆడేలా షెడ్యూల్ రూపొందించారు. అయినా, పాకిస్థాన్‌కు వెళ్లేందుకు టీమ్‌ఇండియా సుముఖంగా లేదు. ఈ నేపథ్యంలో భారత జట్టు పాక్‌కి వెళ్లడానికి కచ్చితంగా నిరాకరిస్తుందనే ఉద్దేశంతోనే పాకిస్థాన్ క్రికెట్ బోర్డు(పీసీబీ) ఉన్నట్లు తెలుస్తోంది. ఒకవేళ మార్చి 9న జరిగే ఫైనల్స్‌కి టీమ్‌ఇండియా అర్హత సాధించినా లాహోర్‌లో తప్ప మరెక్కడా మ్యాచ్‌ని జరపడానికి పీసీబీ ఇష్టపడట్లేదని తెలుస్తోంది.




'ఛాంపియన్స్ ట్రోఫీని మొత్తం పాక్‌లోనే నిర్వహించాలనేదే పీసీబీ మొదటి ప్రాధాన్యం. అయితే టీమ్‌ఇండియా పాక్ పర్యటనకి రావడానికి భారత ప్రభుత్వం నిరాకరిస్తుందని, యూఏఈలో ఈ మ్యాచ్‌లని జరపాలని కోరుతుందని పీసీబీ మానసికంగా సిద్ధమైంది. భారత జట్టు టోర్నమెంట్‌లో పాల్గొన్నా, పాల్గొనకపోయినా ఫైనల్ మ్యాచ్‌ని లాహోర్‌లో గడాఫీ స్టేడియంలోనే నిర్వహించాలని పీసీబీ నిర్ణయించింది. ఇప్పటికే రూపొందించిన షెడ్యూల్ ప్రకారం, కరాచీ, రావల్పిండి, లాహోర్ స్టేడియాలను పునరుద్ధరిస్తున్నారు. దాని కోసం కేటాయించిన సుమారు ఏడు బిలియన్ల అత్యధిక బడ్జెట్ సహా వివరాలన్నీ పీసీబీ ఛైర్మన్ నఖ్వీ సమర్పించనున్నారు' అని పీసీబీ వర్గాలు తెలిపాయి.

ఇదిలా ఉండగా, ఈ టోర్నీలో ఫైనల్‌తో సహా ఏడు మ్యాచ్‌లకు లాహోర్ ఆతిథ్యం ఇవ్వనుంది. తొలి మ్యాచ్, సెమీ-ఫైనల్‌ను కరాచీలో నిర్వహిస్తుండగా, మరో సెమీ-ఫైనల్‌తో సహా ఐదు మ్యాచ్‌లకు రావల్పిండి ఆతిథ్యం ఇవ్వనుంది. ఇరుదేశాల మధ్య ఉద్రిక్తల కారణంగా భారత జట్టు చాలాకాలంగా పాక్ పర్యటనకు వెళ్లట్లేదు.





## ఊరమాస్ డైలాగ్స్ తో విశ్వక్ సేన్ మూవీ..

### ఆకాశాన్నంటిన అంచనాలు

విశ్వక్ సేన్ సినిమాలంటే వాటి రేంజ్ వేరు. కథపరంగా, కథనం పరంగా, నటన పరంగా ఎంతో వైవిధ్యంగా ఉంటాయి. అయితే విశ్వక్ ఇటీవల కాస్త ప్రయోగాత్మక సినిమాల్లో నటిస్తున్నాడు. ఇక తాజాగా తన పాత మాస్ క్యారెక్టర్ ను తాజాగా బయటకు తీశాడు విశ్వక్. తాజాగా విడుదలైన మెకానిక్ రాకీ ట్రయిలర్ దుమ్ము రేపుతోంది. 'మెకానిక్ రాకీ' ట్రయిలర్ లో విశ్వక్ మార్క్ కంటే పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ కనిపిస్తున్నాయి. ఓ కారు మెకానిక్, ఉరిలో ఓ పెద్ద మనిషితో జగడం, ఇద్దరు హీరోయిన్లు, ఇద్దరితో ప్రేమ, పంచ్ డైలాగ్స్.. ఇలాంటి అంశాలు మాత్రమే కనిపించాయి. కానీ సినిమాలో అంతకు మించి ఉంటుందంటున్నాడు విశ్వక్. "సినిమా సెకండాఫ్ మొత్తం సీట్ ఎడ్జ్ థ్రిల్ ఉంటుంది. క్లయిమాక్స్ చూసిన తర్వాత రెండోసారి సినిమా చూడాలనే కోరిక కలుగుతుంది. సెకండాఫ్ లో థియేటర్లన్నీ ఆడిటోరియమ్స్ గా మారిపోతాయి. రాసిపెట్టుకోండి." ఇప్పుడు రిలీజైన ట్రయిలర్ కేవలం శాంపిల్ మాత్రమే ఉంటున్నాడు విశ్వక్. అందుకే 1.0 అనే పేరు పెట్టామని, రిలీజ్ కు దగ్గర్లో మరో ట్రయిలర్ వస్తుందని, అందులో అసలైన మేటర్ ఉంటుందని అంటున్నాడు. నవంబర్ 22న సినిమా రిలీజ్ అవుతుందని.. 21వ తేదీ సాయంత్రం 7.30 గంటల నుంచే పెయిడ్ ప్రివ్యూస్ మొదలవుతాయని.. పెయిడ్ ప్రివ్యూస్ లో ఎవరైనా సినిమా బాగాలేదంటే, 22న ఎవ్వరూ థియేటర్లకు రావొద్దని అంటున్నాడు.

# ప్రభాస్ కు జోడీ నేను కాదు: కరీనా




సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో ప్రభాస్ నటించబోతున్న స్పిరిట్ మూవీలో కరీనా కపూర్ హీరోయిన్ గా నటించబోతున్నదని చాలా రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. ఇక ఈ మూవీ మీద భారీ అంచనాలున్నాయి. ప్రభాస్ కల్కి హిట్ తో జోరుమీదున్నాడు. అనిమల్ మూవీ సంచలన విజయం నమోదు చేయడంతో సందీప్ రెడ్డి వంగా రేంజ్ మరో లెవెల్ కు వెళ్లిపోయింది. ఇదిలా ఉంటే ఈ సినిమాలో తాజాగా కరీనా నటించబోతున్నట్లు వార్తలు వచ్చాయి. కానీ ఎట్టకేలకు ఈ వార్తలకు చెక్ పడింది. తాజాగా దీనిపై కరీనా స్పందించారు. 'స్పిరిట్' సినిమాలో నేను నటిస్తున్నట్లు వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదు. 'స్పిరిట్' మూవీకి సంబంధించి ఎవరు కూడా నన్ను సంప్రదించలేదు. ఒకవేళ ఈ సినిమాలో నటించే అవకాశం వస్తే తప్పకుండా నటిస్తాను..' అంటూ చెప్పుకొచ్చింది. దీంతో 'స్పిరిట్' లో ఆమె నటిస్తున్నట్లు వస్తున్న వార్తలకు పులిస్టాప్ పడింది. వచ్చే ఏడాది రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానున్న ఈ సినిమాలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో నటిస్తున్నాడని గట్టి టాక్ నడుస్తోంది. దీనిపై కూడా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్‌ఫుల్ పోలీస్ పాత్రలో కనిపించనున్నారు.

## పుష్ప 2లో శ్రద్ధా కపూర్

# స్పెషల్ సాంగ్


ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సుకుమార్ కాంబోలో తెరకెక్కుతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'పుష్ప 2' కోసం సినీ లవర్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే రిలీజ్ చేసిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై భారీ హైప్ క్రియేట్ చేసింది. 'పుష్ప 2' పార్ట్ 1 కు 10 రెట్లు ఉంటుందని మూవీ టీమ్ ఎప్పటినుంచో చెబుతూ వస్తోంది. అటు కాస్టింగ్ విషయంలోనూ ఏమాత్రం తగ్గడం లేదు. తాజాగా ఈ సినిమాలో స్పెషల్ సాంగ్ కోసం బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ను రంగంలోకి దింపుతున్నారట సుకుమార్. 'పుష్ప పార్ట్ 1' లో సమంత చేసిన స్పెషల్ సాంగ్ ఏ రేంజ్ లో హిట్ అయిందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. 'ఊ అంటావా మావా' అంటూ సామ్ చేసిన రచ్చ అంతా ఇంతా కాదు. ఈ సాంగ్ తో సమంత కు పాన్ ఇండియా లెవెల్ లో క్రేజ్ వచ్చింది. ఇప్పుడు పార్ట్2 లో అంతకుమించి ప్లాన్ చేశారట. తాజా సమాచారం ప్రకారం.. బాలీవుడ్ బ్యూటీ శ్రద్ధా కపూర్ 'పుష్ప 2' స్పెషల్ సాంగ్ లో నటించనున్నట్లు తెలుస్తోంది. 'స్త్రీ 2' మూవీతో ఆమె క్రేజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. ఈ క్రేజ్ ను క్యాష్ చేసుకోడానికే సుకుమార్ ఆమెతో స్పెషల్ సాంగ్ ప్లాన్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. 'పుష్ప 2' కి శ్రద్ధా కపూర్ తోడైతే నార్త్ లో కలెక్షన్స్ కూడా పెరిగే ఛాన్స్ ఉంది. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకునే మేకర్స్ శ్రద్ధా కపూర్ ను సెలెక్ట్ చేసినట్లు సమాచారం. త్వరలోనే దీనిపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ కూడా రానుందని అంటున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ సినిమా క్లైమాక్స్ షూటింగ్ జరుపుకుంటుంది. డిసెంబర్ 6 న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. రష్మిక మందాన హీరోయిన్ గా నటిస్తోన్న ఈ చిత్రంలో ఫహద్ ఫాజిల్, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు.



## బాలయ్యతో బాబు

## అన్ స్టాపబుల్ 4 గెస్ట్ గా చంద్రబాబు

నందమూరి నటసింహం బాలకృష్ణ ఓ వైపు హీరోగా రాణిస్తూనే మరోవైపు హోస్ట్ గా వ్యవహరిస్తున్నారు. ఆహా లో స్ట్రీమింగ్ అవుతున్న అన్ స్టాపబుల్ అనే టాక్ షోతో బాలయ్య ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. ఈ షో ను దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టారు. ఇప్పటికే ఈ టాక్ షో మూడు సీజన్లను విజయవంతంగా పూర్తి చేసుకుంది.సీజన్ 4కి రంగం సిద్ధమైంది. ఈ షోకు గెస్ట్ లుగా ఎవ్వరూ రాబోతున్నారనేది ఇప్పుడు ఆసక్తికరం మారింది. 'అన్‌స్టాపబుల్ సీజన్ 4' ఫస్ట్ ఎపిసోడ్ గెస్ట్ గా సీఎం చంద్రబాబు రానున్నారు. అయితే గతంలో కూడా చంద్రబాబు హాజరయ్యారు. సీజన్ 2 లో ప్రతిపక్ష నాయకుడిగా హాజరైన చంద్రబాబు ఇప్పుడు సీజన్ 4లో సీఎం హోదాలో హాజరుకానున్నారు. దీంతో ఈ ఎపిసోడ్ పై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఒక సీఎం ఇలాంటి షోలలో పాల్గొనడం ఇదే మొదటి సారి. ఈ షో లో సీఎం చంద్రబాబు నాయుడి ని ఎమ్మెల్యే బాలయ్య ఎలాంటి ప్రశ్నలతో తికమక పెడతారో వేచి చూడాలి మరీ.



Printed , Published & Owned by GADDAMEDI BALARAJU, Printed, at YAGNA PRINTERS AND PUBLICATIONS # 18-105/4,Opp:SBI,Hanumanpet,Malkajgiri (M),Medchal-Malkajgiri District,Telangana State-500047 And Publishedat H. NO: 4-54-246,.Maqdum Nagar, Jagathgirigutta,IDA Jeedimetla,Balanagar Township,Medchal-Malkajgiri ,Telangana-500037 Editor : GADDAMEDI BALARAJU Cell: 9848802025 RNI.No. APTEL/2009/29786.